# CLASS - 5

## SEMESTER - 1


| S. No. | SUBJECT | Page No. |
|---|---|---|
| 1. | తెలుగు వికాసం - 5 | 1 - 56 |
| 2. | ENGLISH - BLOSSOMS - 5 | 57 - 129 |
| 3. | HINDI VARNAMALA | 130 - 139 |



**© Government of Andhra Pradesh, Amaravati**



*First Published 2020*

*New Impression - 2021, 2022, 2023, 2024, 2025, 2026*



**DISCLAIMER**

Any form of copying of the content, information and illustrations from this textbook is a punishable offence.

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published. Without a similar condition including this condition being imposed on the subsequent purchaser. The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.



This book has been printed on 70 GSM, SS Maplitho, Title Page 220 GSM, White Artcard.

**Published by Samagra Shiksha & SCERT - Government of Andhra Pradesh, Amaravati.**



AP SCERT





https://amaravathiteacher.com

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం - నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!



– శంకరంబాడి సుందరాచారి

AP SCERT

Printed in India
at the A.P. Govt., Textbook Press,
Amaravati, Andhra Pradesh.


https://amaravathiteacher.com

# వందేమాతరం



వందేమాతరం!
సుజలాం సుఫలాం మలయజ శీతలాం,
సస్యశ్యామలాం మాతరం!
వందేమాతరం!

శుభ్రజ్యోత్స్న పులకితయామినీం,
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం,
సుఖదాం వరదాం మాతరం!
వందేమాతరం!

– బంకించంద్ర ఛటర్జీ

## Vande Mataram

**Vande Mataram!**
**Sujalam, suphalam, malayaja shitalam,**
**Shasyashyamalam, Mataram!**
**Vande Mataram!**
**Shubhrajyotsna pulakitayaminim,**
**Phullakusumita drumadala shobhinim,**
**Suhasinim sumadhura bhashinim,**
**Sukhadam varadam, Mataram!**
**Vande Mataram, Vande Mataram!**

AP SCERT

## జాతీయ జెండా రూపకర్త



పింగళి వెంకయ్యగారు 1876 ఆగస్టు 2న కృష్ణా జిల్లాలోని భట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశానికి తగిన జాతీయ జెండా అవసరాన్ని గుర్తించిన పింగళి వెంకయ్య గారు అనేక నమూనాలను రూపొందించారు. 1921లో విజయవాడలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మహాత్మా గాంధీజీకి ఆయన జెండా నమూనాను సమర్పించారు. గాంధీజీ సూచనల మేరకు జెండాలో మార్పులు చేసి, త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు.


https://amaravathiteacher.com

# Our National Anthem | జాతీయ గీతం

Jana-gana-mana-adhinayaka jaya he
Bharata-bhagya-vidhata
Panjaba-Sindhu-Gujarata-Maratha
Dravida-Utkala-Banga
Vindhya-Himachala-Yamuna-Ganga
uchchala-jaladhi-taranga
Tava Subha name jage,
tava subha asisa mage,
gahe tava jaya-gatha.
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he, Jaya he, Jaya he,
jaya jaya jaya jaya he.

- Rabindranath Tagore

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

– రవీంద్రనాథ్ ఠాగూర్

# Pledge | ప్రతిజ్ఞ

"India is my country. All Indians are my brothers and sisters.
I love my country and I am proud of its rich and varied heritage.

I shall always strive to be worthy of it.

I shall give my parents, teachers and all elders respect,
and treat everyone with courtesy. I shall be kind to animals.

To my country and my people, I pledge my devotion.
In their well-being and prosperity alone lies my happiness."

- Pydimarri Venkata Subba Rao

"భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం."

– పైడిమర్రి వెంకట సుబ్బారావు

AP SCERT



https://amaravathiteacher.com

## NEP-2020 మరియు NCF-SE-2023లో భాషా విద్య దృష్టికోణం

భాషావిద్య పిల్లల మేధస్సు, భావప్రకటన, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి మౌలిక ఆధారం. భాష ద్వారా పిల్లలు వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను అలవర్చుకొని తమ ఆలోచనలు స్పష్టంగా వ్యక్తపరచగలుగుతారు.

NEP–2020 ప్రకారం భాషాభ్యసనం పిల్లల్లో సమర్థవంతమైన సంభాషణ సామర్థ్యాన్ని, సృజనాత్మక ఆలోచనను, పఠన–లేఖన నైపుణ్యాలను పెంపొందిస్తుంది. బహుభాషా విద్య పిల్లల ఆలోచనా శక్తిని విస్తరించి, భిన్న సంస్కృతులను గౌరవించే దృక్పథాన్ని పెంచుతుంది. దీనివల్ల పిల్లలకు తమ స్వీయ గుర్తింపు, సమాజంతో అనుబంధ భావన, సాంస్కృతిక విలువల పట్ల ఆదరణ ఏర్పడుతుంది. భాషా విద్య పిల్లల్లో విమర్శనాత్మక ఆలోచనా శక్తిని, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని, స్వయంగా నేర్చుకునే నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తుంది. భాష ద్వారా కథలు, కవితలు, సంభాషణలు నేర్చుకోవడం పిల్లలలో సృజనాత్మకతను ప్రోత్సహిస్తుంది.

AP SCERT

### గాంధీజీ తలిస్మాన్ (ఆత్మపరిశీలన సూత్రం)



నేను మీకు ఒక తలిస్మాన్ ఇస్తాను. మీరు ఎప్పుడైనా సందిగ్ధంలో ఉన్నప్పుడు లేదా మీ స్వార్థం అధికమైనపుడు ఈ పరీక్షను అమలు చేయండి:
మీరు చూసిన అత్యంత పేదవాడు, అత్యంత బలహీనుడైన వ్యక్తి ముఖాన్ని గుర్తు చేసుకొని, మీరు తీసుకొనే నిర్ణయం ఆ వ్యక్తికి ఏమైనా ఉపయోగపడుతుందా? అని మీకు మీరే ప్రశ్నించుకోండి. దీని ద్వారా అతనికి ఏదైనా లాభం కలుగుతుందా? తన జీవితం, తన విధిపై అతనికి మళ్లీ నియంత్రణ పొందే అవకాశం కలుగుతుందా? మరో మాటలో చెప్పాలంటే, ఆ నిర్ణయం ఆకలితో, పేదరికంలో ఉన్న కోట్లాది ప్రజలకు స్వరాజ్యం వైపు దారి చూపుతుందా?

ఈ ప్రశ్నలకు సమాధానం ఇచ్చినప్పుడు, మీ సందేహాలు తీరిపోతాయి మరియు మీ స్వార్థం కరిగిపోతుంది.

M.K. Gandhi


https://amaravathiteacher.com

# పాఠ్య ప్రణాళిక లక్ష్యాలు

భాష అనేది కేవలం పదాలు లేదా వ్యాకరణ నియమాల సమాహారం మాత్రమే కాదు. అది భావ వ్యక్తీకరణకు, ఆలోచనల వికాసానికి కీలకమైన సాధనం. విద్యార్థులు భాషను స్పష్టంగా, సహజంగా ఉపయోగించగలిగినప్పుడే నిజమైన భాషా నైపుణ్యం అభివృద్ధి చెందుతుంది. అందుకే భాషా బోధనలో విద్యాలక్ష్యాలు, సామర్థ్యాలు పరస్పర సంబంధంతో, అనుసంధానంగా ఉండాలి. భాష అభ్యసనానికి సమగ్ర విధానం అవసరమవుతుంది. విద్యలో సన్నాహక దశ కీలకమైనది. ఈ దశకు అవసరమైన విద్యా ప్రణాళిక లక్ష్యాలను జాతీయ విద్యా ప్రణాళిక చట్రాలు నిర్దేశించాయి.

**CG-1 :** మౌఖిక భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడం. విషయాన్ని స్పష్టంగా అర్థంచేసుకుని, అర్థవంతమైన వాక్యాలతో ఆలోచనాత్మకంగా, సమగ్రంగా వ్యక్తీకరించడం.

1.1 : వివిధ సందర్భాల్లో సులభంగా, అర్థవంతంగా సంభాషించగలగడం.

1.2 : తరగతిలో చదివిన పాఠ్యాంశాల నుంచి కీలక అంశాలను సంక్షిప్తంగా వ్యక్తీకరించడం.

1.3 : మౌఖిక ప్రదర్శనలు (చూడండి – చెప్పండి, కార్యక్రమాలలో అతిథులను ఆహ్వానించడం, సంక్షిప్త ప్రసంగాలు మరియు తరగతి చర్చలు) చేయగలగడం.

**CG-2 :** పరిచిత, అపరిచిత రచనలను (వచనం, గేయం, కవిత) చదివి అర్థం చేసుకోవడం, వ్యక్తపరచడం.

2.1 : వివిధ రచనలను అర్థం చేసుకోవడానికి, ఊహించడం, అంచనా వేయడం, దృశ్యీకరణ (Visualisation) వంటి విభిన్న అవగాహనా వ్యూహాలను అమలుచేయడం.

2.2 : కీలక అంశాలను అర్థం చేసుకోవడం మరియు సారాంశాన్ని గ్రహించడం.

**CG-3 :** అర్థం చేసుకున్న విషయాలను మరియు అనుభవాలను వ్యక్తపరచడానికి సరళమైన, అర్థవంతమైన వాక్యాలను రాయగల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం.

3.1 : వాక్యాలను క్రమంలో రాయడం, శీర్షికలు/ఉపశీర్షికలను గుర్తించడం, ప్రారంభం మరియు ముగింపును తెలుసుకోవడం, పేరాలను రూపొందించడం వంటి రచనా వ్యూహాలను ఉపయోగించడం.

3.2 : ఇచ్చిన అంశం లేదా పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత తమ అవగాహనను, ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచే పేరాలను రాయడం.

3.3 : ఇచ్చిన సమాచారంతో పోస్టర్లు, ఆహ్వాన పత్రాలు, సరళమైన కవితలు, కథలు మరియు సంభాషణలను రూపొందించడం.

3.4 : రచనలో తగిన వ్యాకరణం, సరైన వాక్య నిర్మాణాన్ని ఉపయోగించడం.

**CG-4:** వివిధ వనరుల ద్వారా ఇంటి మరియు పాఠశాల అనుభవాలకు సంబంధించిన అంశాలలో మరింత విస్తృతమైన పదసంపదను సంపాదించడం.

4.1 : పదాల అర్థాలను చర్చిస్తూ, వివిధ రకాల రచనలను చదవడం ద్వారా పదసంపదను అభివృద్ధి చేయడం.

4.2 : వివిధ రకాల పాఠ్యాంశాలు లేదా ఇతర విషయాలను వినడం మరియు చదవడం ద్వారా పదాల అర్థాలను చర్చించి, పదసంపదను అభివృద్ధి చేయడం.

**CG-5 :** చదవడంలో ఆసక్తి మరియు అభిరుచులను అభివృద్ధి చేయడం.

5.1 : ఇంట్లో చదవడానికి గ్రంథాలయం నుండి క్రమం తప్పకుండా పుస్తకాలను తీసుకోవడం.

5.2 : గ్రంథాలయంలోని పుస్తకాలను చదవడంలో ఆసక్తిని ప్రదర్శించడం.

AP SCERT



https://amaravathiteacher.com

# ఆశించిన అభ్యసన ఫలితాలు

1. వినడం, ఆలోచించి మాట్లాడడం

- విన్న, చూసిన, చదివిన అంశాలను క్రమపద్ధతిలో సొంతమాటల్లో చెప్పాలి.
- చర్చల్లో స్వేచ్ఛగా పాల్గొని తమ అభిప్రాయాలు చెప్పాలి.
- గేయాలు, పాటలు, కథలు, సంభాషణలు, చిత్రాలు, పాత్రలు మొదలైన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడాలి, ప్రశ్నించాలి, చర్చించాలి.
- తమ పరిసరాలలో జరిగిన సంఘటనలను, సూక్ష్మంగా పరిశీలించిన అంశాలను మౌఖికంగా వ్యక్తీకరించాలి.

2. చదవడం, వ్యక్తపరచడం

- గేయం, కథ, సంభాషణ, కథనం, దరఖాస్తు, ఆత్మకథ, వ్యాసం, పద్యం వంటి ప్రక్రియా రూపాలు ధారాళంగా చదవాలి. వాటి గురించి సంభాషించాలి, రాయాలి.
- చదివిన అంశాల గురించి తమ అభిప్రాయాలను సొంత మాటల్లో రాయాలి.
- పాఠ్య పుస్తకాలతో ఇతర రచనా సామగ్రి (వార్తా పత్రికలు, సమాచార పట్టికలు, కార్యక్రమ నివేదికలు, బాలసాహిత్యం, ప్రకటనలు) వంటివి చదవాలి. వాటి గురించి మాట్లాడాలి.
- తమ పరిసరాలలో జరిగిన సంఘటనలను, సూక్ష్మ పరిశీలన చేసిన అంశాలపై ప్రతిస్పందనలను రాతపూర్వకంగా వ్యక్తీకరించాలి.

3. పదజాలం

- నూతన పదాలను సందర్భోచితంగా సొంత వాక్యాలలో ఉపయోగించాలి.
- సందర్భాన్ని బట్టి అర్థాలను, నిఘంటువు ద్వారా తెలుసుకొని అర్థవంతంగా పదాలను వాక్యాలలో ఉపయోగించాలి.
- భాషా క్రీడల ద్వారా సందర్భోచితంగా పదాలను రాయాలి.

4. స్వీయరచన

- విన్న, చదివిన, తెలిసిన అంశాల గురించి సొంతంగా రాయాలి.
- పాఠ్యాంశాల్లో పాత్రల గురించి, స్థలాల గురించి సంఘటనల గురించి సారాంశాలు మొదలైనవాటిని సొంత మాటల్లో రాయాలి.
- స్థాయికి తగ్గ విషయాలు, వృత్తులు, కథలకు సంబంధించిన పదాలను తెలుసుకొని సందర్భోచితంగా రచనల్లో ఉపయోగించాలి.
- ఊహించి రాయడం, సందర్భానికి తగినట్లుగా తమ అనుభవాలను రాయడం, చూసిన సంఘటలను, పండుగలను గురించి సొంత మాటల్లో రాయాలి.

5. సృజనాత్మకత

- గేయాలను, కథలను పొడిగించాలి. కథను ఊహించి రాయడం, లేఖ, సంభాషణ మొదలైనవాటిని రాయాలి.
- గేయాలను రాగయుక్తంగా పాడాలి. కథలోని పాత్రలను అభినయం చేయాలి.
- ఆహ్వాన పత్రాలు, ప్రకటన బోర్డులు, అభినందన పత్రాలు తయారు చేయాలి. మాస్కులు తయారు చేసుకుని కథలను చెప్పాలి.

6. ప్రశంస

- ఇతర రచనలలోని భాషను, ఇతరుల ఆలోచనలను, భావోద్వేగాలను, సంస్కృతి సంప్రదాయాలను, భాషాశైలిని గౌరవించగలగాలి. ఇతరులు చేసిన మంచి పనులను, వారి విజయాలను అభినందించాలి.

7. భాషాంశాలు

- భాషా వ్యాకరణాంశాలు (నామవాచకాలు, సర్వనామాలు, విశేషణాలు, క్రియ, కాలం, విభక్తి, అవ్యయం మొదలైనవి) గుర్తించాలి. వాక్య నిర్మాణం చేయాలి.
- తమ రచనలో విరామచిహ్నాలను ఉపయోగించి (పూర్ణ విరామం, స్వల్ప విరామం) రాయాలి.
- వ్యాకరణ సూత్రాలను కంఠస్థం చేయకుండా భాషా నియమాలను, వాక్య నిర్మాణాన్ని పరిశీలించి అవగాహన చేసుకోవాలి.
- పారిభాషిక పదాలను తెలుసుకొని ఉపయోగించాలి.

AP SCERT


https://amaravathiteacher.com

# తెలుగు వికాసం - 5వ తరగతి

## సెమిస్టర్ - 1

## విషయసూచిక


| క్ర.సం. | పాఠం | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| | సంసిద్ధత | (సంసిద్ధత పుస్తకం చూడండి) | | జూన్ | |
| 1. | ఏ దేశమేగినా | దేశభక్తి | గేయం | జూలై | 1-10 |
| 2. | సాయం | పరోపకారం | కథనం | జూలై | 11-20 |
| 3. | కొండవాగు | ప్రకృతి వర్ణన | లేఖ | ఆగష్టు | 21-32 |
| 4. | జయగీతం | మహనీయుల చరిత్ర | పాట | సెప్టెంబరు | 33-44 |
| 5. | జానపద కళ – తోలుబొమ్మలాట | కళలు | వ్యాసం | అక్టోబరు | 45-55 |
| 6. | భావనా పటం | | | | 56 |


AP SCERT

R6P9M6

Teacher Corner

N7J2G7

Student Corner



https://amaravathiteacher.com

# 1 ఏ దేశమేగినా ...

I4T4A7

**అభ్యసన ఫలితాలు :**

- గేయ భావాన్ని సొంతమాటల్లో చెప్పగలరు. (CG1)
- పాఠం, సైనిక పాఠశాలల గురించి చదివి అర్థం చేసుకుంటారు.(CG2)
- గేయ భావాన్ని సొంత మాటల్లో రాయగలరు.(CG3)
- విరామచిహ్నాలను ఉపయోగించగలరు.(CG3)
- పాఠంలోని పదాలకు నిఘంటువు ఆధారంగా అర్థాలు తెలుసుకుంటారు. పదాలతో సొంత వాక్యాలు రాయగలరు.(CG4)
- డా. యల్లాప్రగడ సుబ్బారావు గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదవగలరు.(CG5)




**చిత్రం చూడండి. ఆలోచించి మాట్లాడండి.**

1. చిత్రంలో ఏం జరుగుతున్నది?
2. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏమేం చేస్తున్నారు?
3. మీ బడిలో జెండా ఎప్పుడెప్పుడు ఎగరవేస్తారు? ఏయే కార్యక్రమాలు నిర్వహిస్తారు?

## కవి పరిచయం

**రాయప్రోలు సుబ్బారావు** (1892 – 1984)



రాయప్రోలు సుబ్బారావు అభినవ నన్నయ బిరుదాంకితుడిగా, నవ్య కవితా పితామహుడిగా పేరుపొందారు. 'తృణకంకణం', 'స్నేహలత', 'స్వప్నకుమారం', 'కష్టకమల', 'ఆంధ్రావళి', 'జడకుచ్చులు', 'వనమాల' మొదలైన కావ్యాలను రచించారు. 'రమ్యాలోకం', 'మాధురీదర్శనం' అనే లక్షణ గ్రంథాలు రాశారు. వీరి భాషా సేవను గుర్తించి భారత ప్రభుత్వం 'పద్మభూషణ్'తో సత్కరించింది.



https://amaravathiteacher.com

# ఏ దేశమేగినా...



ఏ దేశమేగినా ఎందుఁగాలిడిన
ఏపీఠ మెక్కినా యెవ్వ రెదురయిన
పొగడరా నీతల్లి  భూమి భారతిని
నిలుపరా నీజాతి నిండుగర్వమ్ము
లేదురా యిటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి ధీరు లింకెందు.

ఏపూర్వపుణ్యమో  ఏయోగబలమొ!
జనియించినాడ వీ స్వర్గలోకమున
ఏమంచిపూవులన్ ప్రేమించినావొ!
నినుమోచె నీతల్లి కనక గర్భమున.



https://amaravathiteacher.com



సూర్యుని వెలుతురు సోకునందాక
ఓడల జెండాలు ఆడునందాక
నరుడు ప్రాణాలతో నడుచునందాక
అందాకగల యీ యనంత భూతలిని
మనభూమివంటి కమ్మని భూమిలేదు.

వెలిగిన దీదివ్య విశ్వంబు పుత్ర!
దీపించె నీపుణ్య దేశంబు పుత్ర!
అవమానమేలరా! అనుమాన మేల!
భరతపుత్రుఁడనంచు భక్తితోఁబలుక!


https://amaravathiteacher.com

## పదాలు-అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పీఠం | = | గద్దె, సింహాసనం | కాలిడు | = | అడుగుపెట్టు |
| యోగం | = | అదృష్టం | భారతి | = | భారతదేశం |
| దీపించె | = | ప్రకాశించె | గౌరవం | = | మర్యాద |
| జనియించుట | = | పుట్టుట | సోకు | = | వ్యాపించు |
| తెన్గు | = | తెలుగు/ తెనుగు | అనంతం | = | అంతులేనిది |

## ఇవి చేయండి



### వినడం - ఆలోచించి మాట్లాడటం

1. గేయాన్ని రాగయుక్తంగా పాడండి.
2. గేయ భావం సొంత మాటల్లో చెప్పండి.
3. మీకు తెలిసిన దేశభక్తి గేయాలు పాడండి.
4. మీ బడిలో జరుపుకునే జెండా పండుగ గురించి చెప్పండి.

### చదవడం - వ్యక్తపరచడం

**అ) పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

విద్యార్థి దశ నుండే దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలి. దీని కోసం కేంద్రప్రభుత్వం సైనిక పాఠశాలలను ప్రారంభించింది. మన రాష్ట్రంలో విజయనగరం జిల్లా కోరుకొండ, చిత్తూరు జిల్లా కలికిరిలో సైనిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 6, 9 తరగతుల్లో ప్రవేశం నిమిత్తం ప్రతి సంవత్సరం ప్రవేశపరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సైనిక పాఠశాలలో చదివే అవకాశం కల్పిస్తారు.

1) సైనిక పాఠశాలను ఏ ఉద్దేశంతో ప్రారంభించారు?

______________________________

2) ఏ ఏ తరగతుల వారికి సైనిక పాఠశాలలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు?

______________________________

3) మన రాష్ట్రంలో ఏ ఏ ప్రాంతాలలో సైనిక పాఠశాలలు ఉన్నాయి?

______________________________

4) నీవు సైనిక పాఠశాలలో చేరదలుచుకున్నావా? ఎందుకు?

______________________________

AP SCERT



https://amaravathiteacher.com

## పదజాలం

**అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1. అనంతమైన ఆకాశంలో పక్షులు ఎగురుతున్నాయి.

______________________________

2. శుభ్రత లేకపోతే రోగాలు సోకుతాయి.

______________________________

**ఆ) కింది వాక్యంలో గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి.**

అతిథులను గౌరవంగా చూడడం మన బాధ్యత ( )

అ) ప్రేమగా ఆ) మర్యాదగా ఇ) ఇష్టంగా ఈ) బాధ్యతగా

**ఇ) కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. ఓడ : ______________________________
2. తల్లి : ______________________________

## స్వీయరచన

1. రాయప్రోలు సుబ్బారావు మన పౌరులు ఎలాంటి వారని చెప్పారు?
2. భారతీయ నౌకలపై ఏవి ఆడుతున్నాయని కవి అన్నాడు?
3. ఏ దేశం వెళ్ళినా మనం ఏం చేయాలి?
4. "ఏ మంచి పువ్వులన్ ప్రేమించినావో" అని కవి అన్నాడు కదా! ఇక్కడ పువ్వులు అంటే సంస్కారవంతులైన (మహనీయులైన) ప్రజలు. మీకు తెలిసిన మహనీయుల పేర్లు రాయండి."
5. గేయ భావాన్ని సొంత మాటల్లో రాయండి.
6. పౌరులు ఎటువంటి మంచి లక్షణాలు కలిగి ఉండాలి?

## సృజనాత్మకత

**గేయాన్ని పొడిగించండి :**

మామిడిపండు మాకిష్టం
మామిడి మొక్కను నాటేస్తాం
జామపండు __________
__________



AP SCERT



https://amaravathiteacher.com

## ప్రశంస



ప్రతిరోజు వైద్యులు, నర్సులు, పోలీసులు, పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు విశేషసేవలు అందిస్తుంటారు. వారి శ్రమ విలువను ప్రశంసిస్తూ రెండు వాక్యాలు రాయండి.

___________________________________

___________________________________

## భాషాంశాలు

పిల్లలూ!

మనం వాక్యాలు మాట్లాడేటప్పుడు కొంచెం ఆగాల్సిన చోటుంటుంది కదా! ఇవాళ ఆ ఆగే చోటు చెప్పే ఇద్దరు స్నేహితులను కలుసుకుందాం. వాళ్లే పూర్ణ విరామ చిహ్నం (ఫుల్ స్టాప్), స్వల్ప విరామ చిహ్నం (కామా).

పూర్ణ విరామ చిహ్నం (ఫుల్ స్టాప్) : వాక్యం పూర్తికాగానే నన్ను ఉపయోగిస్తారు. నన్ను ( . ) లా సూచిస్తారు. ఉదాహరణకి రాముడు పుస్తకం చదివాడు. ఇక్కడ వాక్యం పూర్తయింది, కాబట్టి నేను చివర ఉంటాను.

**స్వల్ప విరామం (కామా) :** హలో! నేను కామా. నన్ను ( , ) లా సూచిస్తారు. నేను వాక్యం మధ్యలో స్వల్ప విరామంగా ఉంటాను.

ఉదాహరణ : "అమ్మ వంకాయ కూర, టమాటపప్పు, చారు వండింది." ఇక్కడ ప్రతి పదం మధ్య నేను ఉంటాను.

పిల్లలూ! పూర్ణ విరామ చిహ్నం (ఫుల్ స్టాప్) వాక్యం ముగింపునకు, స్వల్ప విరామ చిహ్నం ( కామా) స్వల్ప విరామానికి అని గ్రహించండి.

**కింది వాక్యాలను చదవండి.**

**సరైన చోట "ఫుల్ స్టాప్ (.)" లేదా "కామా (,)" పెట్టండి.**



1. రాణి చపాతీ పప్పు కూర వండింది
2. రాము పరుగున వెళ్ళాడు
3. గీత సీత లక్ష్మి స్కూలుకు వెళ్లారు
4. సూర్యుడు ఉదయించాడు పక్షులు పాటలు పాడాయి
5. నేను బ్యాట్ బంతి కొనుక్కున్నాను



## ప్రాజెక్టు పని

విద్యార్థులకు ఉపాధ్యాయిని తరగతి ఆధారిత ప్రాజెక్ట్ ఇచ్చారు. విద్యార్థులు తమ ప్రాజెక్టును ఈ విధంగా ప్రదర్శించారు.

AP SCERT



https://amaravathiteacher.com

విద్యార్థి పేరు : యు. సుగుణ విషయం : తెలుగు

తరగతి : 5వ తరగతి

ప్రాజెక్టు పేరు : సరళ పదాలు – వాక్యాలు

ఉపోద్ఘాతం : గ్రంథాలయ పుస్తకాలు చదవడం, పదాలను గుర్తించడం, సరళ అక్షరాలతో ఉన్న పదాలు రాయడం. ఈ ప్రాజెక్ట్ ద్వారా సరళ పదాలతో వాక్య నిర్మాణం చేయడం.

ప్రాజెక్టు లక్ష్యాలు : పుస్తకాలలోని సరళ పదాలు గుర్తించడం, పదజాలాన్ని విస్తరించుకోవడం, పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంపు, సేకరించిన పదాలతో సులభమైన వాక్యాలు నిర్మించడం.

కావలసిన సామాగ్రి : కథల పుస్తకం, పాఠ్య పుస్తకం, పెన్సిల్, రబ్బరు, రంగుపెన్సిల్స్, పేపర్లు, చార్ట్.

ప్రాజెక్ట్ విధానం : 'జలజ కల' అనే కథా పుస్తకాన్ని ఎంచుకున్నాను. పుస్తకాన్ని పూర్తిగా చదివాను. సరళాక్షరాలను సేకరించాను. వాటితో పది పదాలు రాసాను. రాసిన సరళ పదాలతో 5 వాక్యాలు రాసాను.

ప్రదర్శన : ప్రాజెక్టును తరగతిలోని విద్యార్థుల ముందు వివరించాను.

రాసిన పదాలు : వనజ – కల – వల – జలం – బలం – కనకం – కలం – నడక – అలసట – వలస

రాసిన వాక్యాలు : వనజ ఎవరు? – ఎవరు వల వేశారు? – కల బాగుంది – బలంగా ఉండాలి – నడక మంచిది .

ఆశించిన ఫలితం : కనీసం 10 సరళ పదాల సేకరణ. పదజాలం, పఠన నైపుణ్యం పెరుగుతుంది. వాక్య నిర్మాణ సామర్థ్యం మెరుగవుతుంది.

సంతకం :

విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్‌ను చూసారు కదా. 'గుణింత పదాలు – వాక్యాలు' అనే అంశం పై ప్రాజెక్ట్‌ను తయారు చేయండి.



## దీనిని కూడా తెలుసుకోండి

టెట్రాసైక్లిన్ యాంటీబయోటిక్ ఎవరి పరిశోధనల ఫలితమో మీకు తెలుసా?

డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు భారతదేశానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త, వైద్య శాస్త్రజ్ఞుడు. ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్‌లో చదివి, తరువాత మద్రాస్ మెడికల్ కాలేజ్‌లో వైద్యశాస్త్రం పూర్తి చేశారు. అమెరికాలో ఉన్నప్పుడు ఆయన అనేక ముఖ్యమైన శాస్త్రీయ ఆవిష్కరణలు చేశారు. ఆయన పరిశోధనల ఫలితంగా ప్రపంచానికి అమినో ఆమ్లం మెథయోనిన్, ఫోలిక్ ఆమ్లం, టెట్రాసైక్లిన్ యాంటీబయోటిక్ వంటి అనేక ఆవిష్కరణలు అందాయి. మరింత సమాచారం కోసం గ్రంథాలయ పుస్తకాలను చదవండి, ఉపాధ్యాయుల నుండి మరింత సమాచారాన్ని తెలుసుకోండి.



AP SCERT



https://amaravathiteacher.com

## ధారణ చేద్దాం

తలచినంతనె తన్మయత్వము కల్గి
తీపినొందించు పీయూష తెలుగు భాష
చదివినంతనె మదిలోన సుధలు గురియు
దివ్య కావ్య సమున్మేష తెలుగు భాష !

**భావం:**
తలవగానే తన్మయత్వాన్ని ఇచ్చేది, తీపినిచ్చే అమృతం వంటిది తెలుగు భాష. చదవగానే ఆనందాన్ని రెట్టింపు చేసే భాష తెలుగు భాష.

– విశ్వనాథ సత్యనారాయణ

## చదువుదాం

# వివేకానందుని చికాగో ప్రసంగం

1893వ సంవత్సరంలో సెప్టెంబరు 11వ తేదీ ఉదయం స్వామి వివేకానందునితో పాటు సర్వమత మహాసభ ప్రతినిధులందరూ చికాగోలోని కొలంబస్ హాలులోని ఒక విభాగంలో సమావేశమయ్యారు.



వచ్చిన ప్రతినిధులంతా ఒకరి తరువాత ఒకరు ప్రసంగిస్తున్నారు. వివేకానందుని వంతు వచ్చింది. వివేకానందుడు లేచాడు. ఒక్కక్షణం తన ఇష్టదైవాన్ని తలచుకుని **"అమెరికా దేశపు సోదరసోదరీమణులారా!"** అంటూ సంబోధించాడు. ఆ సంబోధనతో అక్కడ అందరిని ఒక మహోత్సవం ఆవహించింది. చెవులు చిల్లులుపడేటట్లు కరతాళధ్వనులు మిన్నంటాయి. వివేకానందుడు ఆ కరతాళ ధ్వనుల మధ్య కాసేపు మాట్లాడలేకపోయాడు. ఈ ఘనమైన స్వాగతానికి ఆయన చలించిపోయాడు.

తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ "సమస్త మతాలకు, సమస్త ధర్మాలకు సనాతనధర్మం తల్లి అనదగింది. సహనాన్ని, సర్వమత సత్యత్వాన్ని లోకానికి బోధించిన సనాతనధర్మం నా ధర్మం. సర్వమత సహనాన్నే కాక, సర్వమతాలు సత్యాలనే మేం విశ్వసిస్తాం. పరపీడితులై, శరణాగతులై వచ్చిన వారికి శరణ్యమైన దేశం నా దేశం. శాఖాభిమానం, మతమౌఢ్యం లాంటి వాటిని ఖండించి అవి లేనట్టి ఒక సమాజాన్ని రూపొందించాలనే ఒక సదుద్దేశంతో మీ ముందుకు వచ్చాను" అని అన్నాడు వివేకానందుడు. అన్ని మతాలు ఒకటేననీ, ఆ మతాలలో జరిగే పూజా విధానాలన్నీ భగవంతుడి తత్వాన్ని తెలియజేసేవేననీ వివేకానందుడు చెప్పాడు.

"ప్రార్థనలు, కర్మకలాపాలు చిత్తశుద్ధికి పనికివస్తాయి. విగ్రహారాధన ధ్యానానికి ఉపయోగపడుతుంది. భగవంతుని దర్శనం లభించాలంటే ముందు మనలోని అహంకారం నశించాలి" అని వివేకానందుడు చెప్పాడు.

వివేకానందస్వామి సనాతన ధర్మం గొప్పతనాన్ని లోకానికి తెలియజేశాడు. ఈ ప్రసంగం ద్వారా ప్రపంచ ప్రజలకు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటాడు.

AP SCERT



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

**అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**1) వాక్యంలో గీతగీసిన పదానికి బహువచనం రాయండి.**

<u>నెమలి</u> అందంగా నాట్యం చేస్తుంది. ______________________

**2) కింది పదంతో సొంతవాక్యాన్ని రాయండి.**

పాఠం : ______________________

**3) సరైన విరామ చిహ్నాలను పాటించిన వాక్యాలను గుర్తించండి.**

1. రాజు బడికి వెళ్లాడు ( )

అ) రాజు, బడికి వెళ్లాడు. ఆ) రాజు బడికి వెళ్లాడు,

ఇ) రాజు బడికి వెళ్లాడు. ఈ) రాజు. బడికి వెళ్లాడు

**ఆ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**



1) పోలీసులు సమాజంలో శాంతి భద్రతలు కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పిస్తారు. నేరాలను అడ్డుకోవడం, నేరస్తులను పట్టుకోవడం, ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి సహాయం చేయడం వారి ముఖ్య బాధ్యత. ట్రాఫిక్ నియమాలు పాటించేటట్లు ప్రజలకు సూచనలు ఇస్తారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రాణాలను కాపాడుతారు. పోలీసులు మనకు అనేక సేవలు అందిస్తారు.

1. పోలీసుల ప్రధాన బాధ్యత ఏమిటి?

జ : ______________________

2. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు ఏమి చేస్తారు?

జ : ______________________

3. మీ ప్రాంతంలో దొంగతనం జరిగితే చేయదగిన చర్య ఏది? ( )

అ) పట్టించుకోకపోవడం ఆ) స్నేహితులకు మాత్రమే చెప్పడం

ఇ) పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడం ఈ) సోషల్ మీడియాలో పెట్టడం

**ఇ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. పాఠశాల అసెంబ్లీ సమయంలో మీరు పాటించే రెండు నియమాలను రాయండి.

జ : ______________________

______________________

AP SCERT



https://amaravathiteacher.com

2. మీకు తెలిసిన రెండు దేశభక్తి గీతాల పేర్లు రాయండి.

జ : ______________________________

______________________________

______________________________

3. బడిలో బెంచీలు, ఫ్యాన్లు పాడుచేయకుండా ఉండడానికి మీ స్నేహితునికి ఎలాంటి సూచనలు చేస్తారు?

జ : ______________________________

______________________________

______________________________

______________________________

4. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులను గుర్తుచేసుకున్నప్పుడు మీకు ఎలా అనిపిస్తుందో రాయండి.

______________________________

______________________________

______________________________

5. సైనికులు దేశం కోసం చేసిన త్యాగం మనకు ఏమి నేర్పుతుంది?

______________________________

______________________________

______________________________

______________________________

**ఈ) పేరాను పూర్తి చేయండి.**

బడిలో పద్యాల పోటి జరగనుంది. పోటిలో నేను కుడా పాల్గొనాలనుకున్నాను. ముందుగా ______

______________________________

______________________________

______________________________

______________________________

______________________________చివరకు పోటీలో విజయం సాధించాను.

AP SCERT



https://amaravathiteacher.com

# 2 సాయం

S1H3N6

**అభ్యసన ఫలితాలు :**

- పాఠంలోని సంఘటనలను, పద్యభావాన్ని సొంతమాటల్లో చెప్పగలరు. (CG1)
- పాఠం, బాలమేధావుల గురించిన పేరా చదివి అర్థంచేసుకుంటారు. (CG2)
- సంభాషణలను రాస్తారు. విరామచిహ్నాలను ఉపయోగించగలరు. (CG3)
- పాఠంలోని పదాలకు నిఘంటువు ఆధారంగా అర్థాలు తెలుసుకొని, పదాలతో సొంతవాక్యాలు రాయగలరు. (CG4)
- సాహస బాలల అవార్డు గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదవగలరు. (CG5)



**చిత్రం చూడండి. ఆలోచించి మాట్లాడండి.**

1. చిత్రంలో ఏం జరుగుతున్నది?
2. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏమేం చేస్తున్నారు?
3. మీరెప్పుడైనా ఎవరికైనా సహాయం చేశారా? అప్పుడు మీకేమనిపించింది.

**కవి పరిచయం**

**జాక్‌కోప్ (1913 - 1991)**

జాక్‌కోప్ దక్షిణాఫ్రికా నవలా రచయిత, కథారచయిత, కవి, సంపాదకులు.

ఇది ఒక అనువాదకథ.





https://amaravathiteacher.com

# సాయం



రవికి పక్షులంటే చాలా ఇష్టం. వాటి మధురమైన కిలకిలారావాలు వినడం మరీ ఇష్టం. రవి నిద్రలేవగానే కిటికీ దగ్గరకు వచ్చి నిలబడతాడు. అక్కడ ఉన్న పక్షులను చూస్తూ, వాటి ధ్వనులు వింటూ తన దినచర్యను మొదలెడతాడు. ఈ అందమైన చిన్నచిన్న పక్షులు ఎక్కడనుండి వస్తాయో? ఎక్కడికి వెళతాయో? అని ఆలోచిస్తుంటాడు.

ఒకరోజు ఉదయం ఒక పెద్ద పక్షుల గుంపు వచ్చింది. రోజులాగే అవి విద్యుత్ తీగలమీద కూర్చున్నాయి. కిచకిచ మంటూ రెక్కలాడిస్తున్నాయి. చీటికి మాటికి ఎగురుతూ మళ్ళీ వచ్చి అదే తీగపై వాలుతున్నాయి. ఇదంతా రవి ఆసక్తిగా చూస్తున్నాడు. కొద్దిసేపటికే ఒకటొకటిగా పక్షులన్ని ఎగిరిపోసాగాయి. కానీ ఒక పిచ్చుక అక్కడే ఉండిపోయింది. అది ఎగరడానికి ప్రయత్నిస్తోంది. కానీ ఎగరలేకపోతోంది. రవి ఆ పిచ్చుకని చూసాడు. ఆ పిచ్చుక కాలు తీగలో ఇరుక్కుపోవడాన్ని గమనించాడు.

“అమ్మా! అటు చూడు ఆ పిచ్చుక తీగలో ఇరుక్కుపోయింది” అన్నాడు. “ఫరవాలేదు లేరా! కాసేపైతే అదే ఎగిరిపోతుంది” అంది వాళ్ళ అమ్మ. “కాదమ్మా! దాని కాలు తీగలో ఇరుక్కుపోయింది. అందుకే ఎగరలేకపోతోంది” అన్నాడు. “ఇలా తీగల్లో ఇరుక్కుపోతూనే ఉంటాయి. నువ్వు లోపలకి రా! దాని గురించి నువ్వేమి ఆందోళన పడాల్సిన అవసరం లేదు.”

“పాపం అమ్మా! నువ్వు కాస్త ఆలోచించు. అది ఈ తీగలో రాత్రంతా ఇరుక్కుపోయి ఉంటే ఏమవుతుందో?”

“ఏమీ అవ్వదు నువ్వు పొద్దున లేచేసరికి అది ఎగిరిపోయి ఉంటుంది చూడు” అంది అమ్మ. రవి రాత్రంతా ఇదే ఆలోచనతో పడుకున్నాడు. పిచ్చుకకి ఏమీ కాకూడదని కోరుకున్నాడు. మరుసటి రోజు ఉదయం లేవగానే పిచ్చుక గుర్తుకొచ్చింది. గబగబా బయటకెళ్ళి తీగవైపు చూశాడు. అక్కడి దృశ్యం చూసి ఆశ్చర్యపోయాడు. ఆ పిచ్చుక అలాగే ఉంది. కాని పిచ్చుక చుట్టూ ఇతర పక్షులు చేరాయి. తీగకు ఇరుక్కున్న పిచ్చుక నోరు తెరచి ఉంది. పక్షులన్నీ దాని నోటికి ఆహారం అందిస్తున్నాయి.

AP SCERT



https://amaravathiteacher.com

రవి ఇంట్లోకి పరుగెత్తికెళ్ళి వాళ్ళ అమ్మ చెయ్యి పట్టుకుని బయటికి లాక్కువచ్చాడు.

"చూడమ్మా! ఆ పక్షులన్నీ దానికి తిండిపెడుతున్నాయి." అమ్మ కూడా ఆశ్చర్యంగా చూసింది.

రవికి ఇదంతా ఆశ్చర్యంగా, వింతగా అనిపించింది. నిజమే ఆ పక్షులన్నీ కష్టంలో ఉన్న పిచ్చుకకి సహాయం చేస్తున్నాయి. కానీ మనిషి మాత్రం పట్టించుకోవడం లేదు. అందరూ చూసి కూడా చూడనట్టు ఉంటున్నారు అనుకున్నాడు.

ఇంతలో అక్కడికి వాళ్ళ నాన్న వచ్చాడు. రవి ఆశగా "నాన్నా! నాన్నా! ఆ పిచ్చుక చూడు పాపం తీగలో ఇరుక్కుపోయింది. దాన్ని ఎలాగైనా కాపాడుదాం నాన్నా!" అన్నాడు.

"ఆ తీగలు చాలా పైకి ఉన్నాయిరా! దానిపైకి ఎక్కడం చాలా కష్టం. అందులోనూ కరెంటు తీగలు."

"మరి దాన్ని ఎవరు కాపాడుతారు నాన్నా?" అడిగాడు రవి.

"ఆ పిచ్చుకను కాపాడాలంటే ఒకటే మార్గం. ఎవరైనా విద్యుత్ సరఫరా ఆఫీసుకు వెళ్ళి విద్యుత్ సరఫరా ఆపివేస్తే దాన్ని రక్షించవచ్చు. అది కూడా విద్యుత్ ఆఫీసు వాళ్ళే వచ్చి చేయాలి. నువ్వు ముందు బడికి బయలుదేరు. ఇప్పటికే ఆలస్యం అయింది" అన్నాడు.

రవి బడికి బయలుదేరాడు. దారిలో నడుస్తున్నా ఆ పిచ్చుకే గుర్తుకు వస్తోంది. విద్యుత్ ఆఫీసులో ఎవరెళ్ళి చెబుతారు? ఆ పిచ్చుకను ఎవరు కాపాడుతారు? ఎవరి గురించీ ఎదురు చూడకూడదు. నేనే దాన్ని కాపాడుతా అనుకుంటూ రవి నేరుగా విద్యుత్ ఆఫీసు వైపు వెళ్ళాడు.

విద్యుత్ ఆఫీసు లోపలికి గబగబా వెళ్ళాడు. అక్కడ కుర్చీలో కూర్చున్న అతనితో "సర్! సర్! మీరు కొద్దిసేపు కరెంటు ఆపుచేస్తే ఆ పిచ్చుక బతుకుతుందండీ" అన్నాడు.

కుర్చీలో కూర్చున్న వ్యక్తి రవి మాటలు విని నవ్వి "నువ్వెవరు? ఎక్కడ ఉంటావు? విద్యుత్ ఆపడమేంటి? పిచ్చుకను కాపాడడమేంటి?" అంటూ ప్రశ్నలు కురిపించాడు. తన ఇంటిముందు పిచ్చుక ఇరుక్కుపోయిన సంగతంతా పూస గుచ్చినట్లు చెప్పాడు రవి.



రవి చెప్పినదంతా విని ఆ వ్యక్తి "నువ్వు ఎవరి అబ్బాయివి? మీ ఇల్లు ఎక్కడో చెప్పు. నేను మనిషిని పంపుతానులే, నువ్వు ఇంటికి వెళ్ళు" అన్నాడు. "సార్! నేను రాఘవ గారి అబ్బాయిని. మేము పోస్టాఫీసు వీధిలో ఉంటాం. మీ వాళ్ళను తొందరగా పంపండి. పాపం పిచ్చుక అరుస్తుంటే ఏడుస్తున్నట్లు ఉంది" అన్నాడు. అతను నవ్వుతూ అలాగే! అన్నాడు.

రవి బడికి వెళ్ళి వచ్చేశాడు. సాయంత్రం అయింది. ఇంకా ఎవరూ రాలేదేమిటి? అసలు వస్తారా రారా! ఎవరూ రాకపోతే ఈ పిచ్చుక చనిపోతుంది కదా! ఇలాంటి ఆలోచనలు రావడంతో రవి కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

AP SCERT



https://amaravathiteacher.com



"ఏరా రవీ! ఆడుకుందాం రా" అని రవి అక్క పిలిచింది. "నేను రాను పో'' అని మంచం మీద పడుకున్నాడు. పిచ్చుక గురించే ఆలోచిస్తున్నాడు.

కొంతసేపటికి "రవీ! నీ కోసం ఎవరో వచ్చారు చూడు" అంటూ అమ్మ పిలిచింది. రవి బయటకు వచ్చాడు. ఎదురుగా విద్యుత్ ఆఫీసులో పనిచేసే వ్యక్తి. అతనితో పాటు నిచ్చెనతో మరో మనిషి.

రవి కళ్ళు ఆనందంతో మెరిసాయి. "వచ్చేసారా! రండి సర్!"

ఆ వ్యక్తి నవ్వుతూ "విద్యుత్ ఆపు చేసాములే. పిచ్చుకను రక్షిద్దాం. నువ్వు కూడా రా!" అన్నాడు.

అందరూ కలిసి బయటకు వెళ్ళారు. వచ్చిన వ్యక్తి నిచ్చెన వేసుకుని పైకి ఎక్కి జాగ్రత్తగా పిచ్చుక కాలును తీసి విడిపించాడు. కిందికి దిగివచ్చి ఆ పిచ్చుకను రవి చేతిలో పెడుతూ ... "ఇదిగో నీ పిచ్చుక బతికే ఉంది. సంతోషమే కదా!" అన్నాడు. రవి ఆత్రంగా ఆ పిచ్చుకని చేతిలోకి తీసుకున్నాడు. మెల్లగా దాన్ని నేలమీద వదిలిపెట్టాడు.

పిచ్చుక ఎగరడానికి ప్రయత్నించింది. కానీ కొద్దిగా పైకి ఎగిరి కింద పడిపోయింది. కుంటుతూ నడిచింది. కొద్ది సేపటికి అది మళ్ళీ ఎగరడానికి ప్రయత్నించింది. ఈసారి ఎగరడంలో సఫలీకృతం అయ్యింది. కిచ్ కిచ్ మంటూ గాల్లోకి ఎగిరింది.

రవి ఆనందానికి అవధులు లేవు. "అమ్మా! పిచ్చుక ఎగిరిపోయింది" అంటూ గట్టిగా చప్పట్లుకొట్టాడు.

## పదాలు-అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| దృశ్యం | = | చూడదగినది | అవధులు | = | హద్దులు |
| కష్టం | = | ఇబ్బంది | గుంపు | = | సమూహం |
| ఆత్రం | = | తొందర | ఆసక్తి | = | అపేక్ష |

AP SCERT



https://amaravathiteacher.com

## ఇవి చేయండి

### వినడం - ఆలోచించి మాట్లాడటం



1. రవికి పక్షులంటే ఇష్టం కదా! మీకు ఏయే పక్షులంటే ఇష్టం?
2. 'సాయం' కథను సొంత మాటల్లో చెప్పండి.
3. మీ స్నేహితులకు మీరు చేసిన ఏదైనా సాయం గురించి చెప్పండి.

### చదవడం - వ్యక్తపరచడం

**అ) పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

సాధారణంగా పదమూడేళ్ళ లోపు బాలలు ఏదైనా రంగంలో వయసుకు మించిన ప్రతిభ కనబరిస్తే వాళ్ళను బాలమేధావులు అంటారు. సంగీతం, చిత్రలేఖనం, నాట్యం, విద్య మొదలైన రంగాల్లో బాలమేధావులైన వారు ప్రపంచంలో చాలామంది ఉన్నారు. ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో, గణితంలో శ్రీనివాస రామానుజన్, సంగీతంలో మంగళంపల్లి బాలమురళీకృష్ణ మొదలైనవారు బాలమేధావులుగా పేరు తెచ్చుకున్నారు.

AP SCERT

1. ఏ వయసు వారిని బాలమేధావులుగా గుర్తిస్తారు? ( )

   అ) 13 కంటే తక్కువ సంవత్సరాలు ఆ) 14 కంటే ఎక్కువ సంవత్సరాలు

   ఇ) 15 కంటే తక్కువ సంవత్సరాలు ఈ) 16 కంటే తక్కువ సంవత్సరాలు

2. ఈ కింది ఏ రంగంలో ప్రతిభ కనబర్చిన వారిని బాల మేధావులుగా గుర్తిస్తారు? ( )

   అ) విద్య ఆ) వైద్యం ఇ) సాంకేతిక ఈ) ఏ రంగమైనా

3. మీకు బొమ్మలు గీయడంలో ఆసక్తి ఉంది. మీరు ఏ రంగాన్ని ఎంచుకుంటారు? ( )

   అ) సంగీతం ఆ) చిత్రలేఖనం

   ఇ) నాట్యం ఈ) విలువిద్య

### పదజాలం

**అ) కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. తీగలు : ______________________________
2. పక్షులు : ______________________________



https://amaravathiteacher.com

ఆ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.

1. కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలి.

______________________________

2. ఇష్టమైన ఆట ఆడినపుడు అవధులు లేని ఆనందం కలుగుతుంది.

______________________________

ఇ) కింది వాక్యంలో గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి.

మేకల గుంపులో తోడేలు కూడా ఉంది. ( )

అ) సమూహం ఆ ) జనం ఇ ) జంతువులు ఈ) పశువులు

## స్వీయరచన



1. రవి వాళ్ళ నాన్నతో ఏమన్నాడు?
2. రవికి ఏమంటే ఇష్టం?
3. రవి దినచర్య ఎలా మొదలవుతుంది?
4. పిచ్చుకను కాపాడటం ఎందుకు అవసరమని విద్యుత్‌శాఖవారు భావించారు?
5. రవి పిచ్చుకను ఎందుకు రక్షించాలనుకున్నాడు?
6. రవి పిచ్చుకకు సాయం చేశాడు కదా! మీరు ఏ పక్షికైనా, జంతువుకైనా లేదా ఎవరికైనా సాయం చేశారా? ఎలా?

## సృజనాత్మకత

ఈ కింది సంభాషణను పొడిగించండి.



మోహన్ : రాజా! నాకు చిన్న సాయం చేస్తావా?

రాజా : తప్పకుండా చేస్తాను. అది ఏమిటో చెప్పు.

మోహన్ :

రాజా :

## ప్రశంస

రవి పిచ్చుకకు సాయం చేశాడు కదా! ఇలా ఆపదలో ఉన్నవారికి సాయం చేసిన వారిని మీరు ఎలా ప్రశంసిస్తారో రాయండి.

______________________________

______________________________

AP SCERT



https://amaravathiteacher.com

## భాషాంశాలు

పిల్లలూ!

మన వాక్యాలు కొన్ని ప్రశ్నలుగా ఉంటాయి, కొన్ని ఆశ్చర్యంగా ఉంటాయి కదా? ఇవాళ మనకు ఇద్దరు కొత్త మిత్రులు వస్తున్నారు వారే ప్రశ్నార్థక చిహ్నం? ఆశ్చర్యార్థక చిహ్నం (!)

ప్రశ్నార్థక చిహ్నం : హాయ్ పిల్లలూ! నేను ప్రశ్నార్థక చిహ్నం (?). వాక్యం ప్రశ్నగా ఉన్నప్పుడు నేనే చివర వస్తాను. నీ పేరు ఏమిటి? నువ్వు స్కూల్‌కి వెళ్తావా? అని మాట్లాడుతుంటాం కదా !

ఆశ్చర్య చిహ్నం : హలో! నేను ఆశ్చర్యార్థక చిహ్నం (!). ఎవరైనా సంబోధన, ఆశ్చర్యం, ఆనందం, కోపం, భయంతో మాట్లాడితే నేనే వస్తాను. ఉదా : అయ్యో! వర్షం పడుతోంది.
భళా! నీ చిత్రం చాలా బాగుంది.

**కింది వాక్యాలలో సరైన చిహ్నాన్ని (? లేదా !) రాయండి.**

1. మీ నాన్నగారి పేరు ఏమిటి
2. ఆహా ఇది చాలా అందంగా ఉంది.
3. నువ్వు ఎక్కడికి వెళ్తున్నావు
4. అయ్యో నేను పడిపోయాను.
5. నీకు జామకాయ కావాలా



## ప్రాజెక్టు పని

"ద్విత్వాక్షర పదాలు – వాక్యాలు" అనే అంశంపై తరగతి ఆధారిత ప్రాజెక్టును తయారుచేయండి.

## దీనిని కూడా తెలుసుకోండి

**సాహసబాలల అవార్డు ఎవరికి ఇస్తారో తెలుసా?**

సాహస బాలాల అవార్డు అనేది ప్రమాదకర పరిస్థితుల్లో ధైర్యం ప్రదర్శించిన పిల్లలకు ఇచ్చే గౌరవప్రదమైన పురస్కారం. కొందరు బాలబాలికలు అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శిస్తుంటారు. ఆపదలో ఉన్న వారిని తమ ధైర్య సాహసాలతో రక్షించిన బాలబాలికలు మన దేశంలో ఎందరో ఉన్నారు. ఇలాంటి వారిని గుర్తించి భారత ప్రభుత్వం మరియు ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్ వారు జాతీయ సాహస బాలల పురస్కారాలు అందిస్తారు. విపత్కర సంఘటనల్లో ఇతరులను రక్షించిన చిన్నారులు ఈ అవార్డుకు ఎంపిక అవుతారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సహాయం చేసే ధైర్యవంతులైన పిల్లలు నిజమైన సాహస వీరులు. ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో ఈ సాహస బాలలను సత్కరించడం ఒక గొప్ప సంప్రదాయం. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదవండి, ఉపాధ్యాయుల నుండి మరింత సమాచారాన్ని తెలుసుకోండి.

AP SCERT



https://amaravathiteacher.com



## ధారణ చేద్దాం

గువ్వ కొరకు మేనుకోసి యా శిబిరాజు
వార్త విడువరాక కీర్తి కెక్కె
ఓగు నెంచబోవ రుపకారి నెంతురు
విశ్వదాభిరామ వినుర వేమ!

భావం :- తన దేహమునే కోసి ఇచ్చి పావురాన్ని కాపాడి శిబి చక్రవర్తి కీర్తి పొందాడు. చెడ్డవారిని ఎవరూ తలుచుకోరు. ఉపకారం చేసే వారిని అందరూ గుర్తుంచుకుంటారు.

– వేమన



## చదువుదాం



# శక్తి కొద్దీ సేవ

AP SCERT

వేసవిలో ప్రధాన కూడలిలో, కాలనీ రోడ్లపై, బస్టాండ్, రైల్వే స్టేషన్ల వద్ద చలివేంద్రాలను మనం చూస్తూనే ఉంటాం. బాటసారుల దాహార్తిని తీర్చేవారి సేవానిరతి అభినందనీయం. అయితే ఫుట్‌పాత్‌పై నడవలేని వారు, కళ్లు లేని వారు మనకు కనిపిస్తూనే ఉంటారు. అలాంటి వారు అక్కడెక్కడో కూడలి దగ్గర లేదా కాలనీ ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన చలివేంద్రానికి వెళ్లలేరు కదా! మరి అలాంటి వారి పరిస్థితి ఏమిటి? సమాజం పట్ల ప్రేమ ఉన్న ఓ వ్యక్తి చలివేంద్రాన్నే వారి వద్దకు తీసుకు వెళ్తున్నాడు. అదెలా... అనే సందేహం కలుగుతుంది కదా! ఎలాగో చూద్దాం.

ఒక రోజు ఫుట్‌పాత్‌పై ఖాళీ నీళ్ళ బాటిల్‌తో ఒక నడవలేని భిక్షగాడు బాటిల్‌లో నీళ్లు నింపి ఇవ్వండి అంటూ.. అటుగా వెళ్లే బాటసారులను బతిమాలుతున్నాడు. ఇదంతా ఆటో నడుపుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి గమనించాడు. ఆటో నడుపుతున్నా, తన మనసులో మాత్రం ఆ రోజు మధ్యాహ్నం చూసిన సంఘటన మెదులుతూనే ఉంది. ఏదో చేయాలనే తపన ఆ వ్యక్తిలో మొదలయ్యింది. ఆ తపనే ఆ వ్యక్తిలో మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టింది. చలివేంద్రాన్ని వారి వద్దకే తీసుకెళ్తే పోలా... ఆ రోజంతా తనలో జరిగిన అంతర్మథనానికి వచ్చిన ఆలోచనకు ఆచరణ రూపం తీసుకొచ్చాడతను. రోజు మాదిరిగా ఆ రోజు ఉదయం ఆటోని తీసుకుని బయల్దేరాడు. వెళ్తూ.. వెళ్తూ.. ఓ డబ్బా కొని అందులో ఒక పెద్ద ఐస్ ముక్కను పెట్టి, దానిపైన నీళ్ళ ప్యాకెట్లతో నింపేశాడు. రహదారి ప్రక్కన ఉన్న వారికి ఆ నీళ్ళ ప్యాకెట్లను ఇచ్చుకుంటూ వెళ్ళాడు. ఆ రోజు సాయంత్రం తనను కదిలించిన సంఘటన ప్రాంతం నుంచే వెళ్తున్నాడు. అక్కడకి రాగానే వెంటనే తన ఆటోలో ఏర్పాటు చేసుకున్న డబ్బా నుంచి చల్లటి నీళ్ళ ప్యాకెట్లను తీసుకుని ఆ నడకదారిపై ఉన్న వ్యక్తికి ఇచ్చాడు. నీళ్ళ ప్యాకెట్లు తీసుకున్న ఆ వ్యక్తి "సల్లగా ఉండు నాయనా" అని ఆశీర్వదించాడు. ఇంతకీ ఇదంతా చేస్తున్న వ్యక్తి గురించి చెప్పలేదు కదూ.. రామన్న పదిహేను ఏళ్లుగా ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత మూడేళ్లుగా అతను 'శక్తి కొద్దీ సేవ' పేరుతో అభాగ్యులకు, భిక్షగాళ్లకు తాగునీరు అందిస్తున్నాడు. వృద్ధులు, వికలాంగులకు ఉచిత సేవ చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు రామన్న. సమాజానికి తన వంతుగా ఏదో చేయాలనే తపనతో ఉన్నదానిలోనే అలా ఖర్చు పెడుతూ సమాజం పట్ల తన ప్రేమను చాటుకున్నాడు.



https://amaravathiteacher.com

## నేనేమి నేర్చుకున్నాను?

**అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కింది వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యాన్ని రాయండి.

రవి విద్యుత్ సరఫరా ఆఫీసుకు వెళ్ళలేదు.

జ. ______________________________

2. కింది పదంతో సొంతవాక్యాన్ని రాయండి.

సాయంత్రం : ______________________________

3) సరైన విరామ చిహ్నాలను పాటించిన వాక్యాలను గుర్తించండి.

1. రవి ఎందుకు పక్షిని రక్షించాలనుకున్నాడు? ( )

అ) రవి ఎందుకు పక్షిని రక్షించాలనుకున్నాడు. ఆ) రవి ఎందుకు, పక్షిని రక్షించాలనుకున్నాడు.

ఇ) రవి, ఎందుకు, పక్షిని రక్షించాలనుకున్నాడు? ఈ) రవి ఎందుకు పక్షిని రక్షించాలనుకున్నాడు?

**ఆ) కింది పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.**

వేణు చాలా మంచి విద్యార్థి. అతనికి జ్వరం వచ్చింది. అతను పాఠశాలకు హాజరుకాలేకపోయాడు. బడిలో ఏమి చెప్పారో అని అతడు ఆలోచించసాగాడు. సాయంత్రం అతని స్నేహితుడు సతీష్, వేణు ఇంటికి వెళ్ళాడు. బడిలో చెప్పిన పాఠాలను వివరించాడు. వేణు చాలా సంతోషించాడు.

1. వేణు బడికి ఎందుకు వెళ్ళలేదు?

జ: ______________________________

2. సతీష్ తన మిత్రునికి ఎలా సహకరించాడు?

జ: ______________________________

3. మిత్రులకు సహకరించడం వల్ల ఏమి జరుగుతుంది.? ( )

అ) సమయం వృధా అవుతుంది. ఆ) గొడవలు పెరుగుతాయి.

ఇ) స్నేహం పెరుగుతుంది. ఈ) స్నేహం ఉండదు.

4. నీ స్నేహితుడు అనారోగ్యంతో ఉంటే నీవు ఏమి చేస్తావు?

జ: ______________________________

**ఇ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. పక్షి గురించి రవి వాళ్ళ అమ్మతో ఏమని మాట్లాడాడు?

జ: ______________________________

______________________________

AP SCERT



https://amaravathiteacher.com

2. రవి ఎప్పుడు తన ఆనందాన్ని వ్యక్తపరిచాడు?

జ: ______________________________

3. ఇతరులు బాధలో ఉన్నప్పుడు మనం ఎందుకు సాయం చేయాలి?

జ: ______________________________

______________________________

4. గాయపడిన పక్షులను చూసినప్పుడు నీకేమనిపిస్తుంది?

జ: ______________________________

______________________________

______________________________

______________________________

5. 'సాయం చేయడం ఒక మంచి అలవాటు' అనే అంశంపై ఒక పేరా రాయండి.

జ: ______________________________

______________________________

______________________________

ఈ) చిత్రాన్ని చూడండి. దాని గురించి నాలుగు వాక్యాలు రాయండి.



______________________________

______________________________

______________________________

______________________________

AP SCERT



https://amaravathiteacher.com

# 3 కొండవాగు

## అభ్యసన ఫలితాలు :

- ప్రయాణానికి అవసరమైనవి ఏమేం సిద్ధం చేసుకుంటారో సొంతమాటల్లో చెప్పగలరు. (CG1)
- పాఠం, హెలెన్ కెల్లర్ గురించి చదివి అర్థంచేసుకుంటారు. (CG2)
- వాక్యాలలోని నామవాచకం, సర్వనామాలను గుర్తించగలరు. (CG3)
- పట్టిక ఆధారంగా వాక్యాలను రాయగలరు. (CG4)
- సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారక కట్టడం గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదువగలరు. (CG5)




**చిత్రం చూడండి. ఆలోచించి మాట్లాడండి.**

1. పై చిత్రంలో మీకు ఏమేం కనిపిస్తున్నాయి?
2. పిల్లలంతా ఎక్కడకు వెళ్తున్నారు?
3. మీరు చేసిన ఒక ప్రయాణం గురించి చెప్పండి.

### కవి పరిచయం

**చెరుకుపల్లి జమదగ్నిశర్మ (1920 - 1986)**



చెరుకుపల్లి జమదగ్నిశర్మ కవి, కథకుడు. 'జమదగ్ని' అనే కలం పేరుతో రచనలు చేశారు. 'మహోదయం', 'చిలుకా గోరింక', 'అన్నదమ్ములు', 'ధర్మదీక్ష' మొదలైనవి వీరి రచనలు. పిల్లల మనస్తత్వ చిత్రణ ప్రధానంగా కథలు రాశారు.


https://amaravathiteacher.com

ప్రియమైన వెంకట్,

నేను క్షేమంగా ఉన్నాను. నువ్వు, మన స్నేహితులు రహీం, డేవిడ్ ఎలా ఉన్నారు? నేను మొన్న దసరా సెలవులకు రామం వాళ్ళ ఊరు వెళ్ళాను. వాళ్ళ ఊరు నాకు భలే నచ్చింది. ఆ ఊరి విశేషాలు నీతో చెప్పకుండా ఉండలేను.



నేను, రామం, సూర్య ఆ రోజు మధ్యాహ్నం ఊరి పరిసరాలు చూడడానికి వెళ్ళాం. ఆ ఊరి చుట్టూ రకరకాల కొండలు, వాగులు, పచ్చనిచెట్లు ఉన్నాయి. ఆ ఊరికి ఆనుకుని ఒక ఊటవాగు పారుతోంది. ఆ ఊరివాళ్ళు దానిని కామధేనువుగా భావిస్తారు. దాని వెంబడి కొంతదూరం ఇసుక మేటవేసి లంకగా ఏర్పడింది. చుట్టూరా బిలబిలమంటూ నీళ్ళు పారుతుంటే అక్కడ కాసేపు ఆనందంగా కూర్చున్నాం. అక్కడ కూర్చున్నంతసేపూ ఆ వాగు ఎక్కడ పుట్టింది? అక్కడికి ఎలా వెళ్ళడం? అని ఆలోచనలు కలిగాయి. వెంటనే, “ఈ వాగు పుట్టిన చోటు ఎంత దూరం?” అని రామాన్ని అడిగాను. “కొంచెం దూరమే కాని వెళ్లవచ్చు” అన్నాడు. సరే వెళ్దామని అందరం బయలుదేరాం.

అదంతా మిట్టపల్లాల దారి. అలాంటిచోట నడిచే అలవాటు నాకు లేదు. అలా ఒక అరగంట నడిచాం. అక్కడ కొండమీద నుండి జాలువారుతున్న బోలెడన్ని నీటిపాయలున్నాయి. అలా ముందుకు వెళ్ళాం. అక్కడ ఆ గుట్టల్లో ఉన్నది ఒక నీటిబుగ్గ. అక్కడినుండి నీళ్ళు బయలుదేరి ఇలా పాయలుగా వస్తున్నాయి. అవి కొన్ని పారుతున్నాయి.



https://amaravathiteacher.com

కొన్ని నృత్యం చేస్తున్నాయి. కొన్ని పాముసడకలు నడుస్తున్నాయి. కొన్ని బుసబుస పొంగుతున్నాయి. ఇవన్నీ వచ్చి ఏకమయి వాగుగా మారి ముందుకుపోతున్నాయి.

అక్కడి ఒక బండమీద కూర్చున్నాం. సింహాసనంలాంటి ఆ బండమీద కూర్చుని చూస్తుంటే సూర్యకాంతిపడి ఆ పాయలన్నీ తళతళా మెరుస్తూ కనిపించాయి. బిలబిలమంటూ అవి పారుతుంటే నాకు భలే ముచ్చటేసింది. ఆ ఉత్సాహంతో ఆ విశాలమైన బండమీద పడి గెంతుతూ "మేమే రాజులం" అంటూ గోలచేశాం. అప్పటికే మేము వచ్చి చాలాసేపయింది. సందెవేళ కావొస్తోంది. అయితే ఏం? కొండమీద వెలుగు బాగానే ఉంది. వేసవి పొద్దుకదా ఇంకా గంటసేపు కూర్చోవచ్చు అనుకున్నాం. నామటుకు నాకు అక్కడినుండి కదలాలని అనిపించలేదు. అలా చుట్టూ చూస్తూనే కూర్చున్నాను.

అక్కడినుంచి చూస్తుంటే ఆ ప్రదేశమంతా వివిధ రంగులతో తయారు చేసిన దేశపటంలా కనిపిస్తోంది. కాలిదార్లూ, వాగులూ, రోడ్లూ అంతకంతకూ వెడల్పయిన గీతల్లా కనిపిస్తున్నాయి.

దూరాన ఉన్న ఇళ్ళన్నీ కొండపల్లి బొమ్మల్లా ఉన్నాయి. ఆ ఎత్తుమీద నుంచి చూస్తే ఎటుచూసినా ప్రకృతి



సౌందర్యమే కనిపిస్తోంది.

ఈ నేల ఇంత అందంగా ఉంది అనుకుంటే, ఆకాశం మరింత అందంగా ఉంది. ఆకాశం ఆ ఎత్తునుండి చూస్తే అత్యద్భుతంగా కనిపించింది. ఒకమూల ఏ మార్పు లేకుండా వట్టి నీలంగా ఉంది. ఇంకోమూల పింజెమబ్బులు ఒకదానిమీద ఒకటి పడి దొర్లుతూ రకరకాల విన్యాసాలు చేస్తున్నాయి. తూర్పుకు తిరిగితే నల్లని మేఘాలు ఒత్తుగా

AP SCERT



https://amaravathiteacher.com

కదులుతున్నాయి. అవి కాసేపు ఏనుగులు బారులు తీసి వరుసగా నడుస్తున్నట్టూ, కొన్ని కదం తొక్కుతున్నట్టు అనిపించాయి. ఇటు పశ్చిమానికి తిరిగితే భూమి, ఆకాశాలు కలిసేచోట, ఆకాశం ఎర్రని మంటతో పొగలు కక్కుతున్నట్టు ఉంది.

అలా చూస్తూ ఉండగానే చీకటిపడడం ప్రారంభించింది. మా రామం ఈలపాట పాడుతుంటే సూర్య దానికి తాళం వేస్తున్నాడు. ఇక బయలుదేరుదామని ముగ్గురమూ ఆ బండ దిగి 'ఇదెంత బాగుందిరా' 'అదెంత బాగుందిరా' అనుకుంటూ ఉత్సాహంగా ఇంటిదారి పట్టాము. చూడాలనుకోవాలే గానీ ప్రకృతిలో ప్రతి దృశ్యం అందమైనదే. వినాలనుకోవాలేగానీ ప్రకృతిలో ప్రతి శబ్దం అద్భుతమైనదే.

మన మిత్రులకు ఈ లేఖ చూపించు. మీరు కూడా ఎప్పుడో ఒకసారి ఈ ఊరు తప్పక చూడండి. నీ అనుభవాలన్నీ నాతో పంచుకుంటావుకదూ!

నీ
ప్రియమైన స్నేహితుడు,
జావేద్.

AP SCERT

## పదాలు-అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| మేట | = | ఇసుక ప్రదేశం | పొద్దు | = | రోజు, దినం |
| వాగు | = | చిన్న ఏరు | దృశ్యం | = | చూడదగినది |
| జాలువారు | = | జారుతున్న | బారులు | = | వరుసలు |
| బాట | = | దారి | లంక | = | నదిలో పైకి లేచి ఉన్న భూభాగం |
| క్షేమం | = | కుశలము | కదంతొక్కు | = | ఉత్సాహంతో ముందుకువెళ్ళు |
| కామధేనువు | = | కోరిన వస్తువులు ఇచ్చే దేవతా గోవు | ప్రారంభం | = | మొదలు |
| | | | పింజెమబ్బులు | = | దూదిలా కనిపించే మబ్బులు |
| ఏకమయి | = | కలిసిపోయి | సందెవేళ | = | సాయంత్రం/సంధ్యా సమయం |



https://amaravathiteacher.com

## ఇవి చేయండి

### వినడం - ఆలోచించి మాట్లాడటం

1. జావేద్ సెలవులలో రామం వాళ్ళ ఊరు వెళ్ళాడు కదా! అక్కడ ఏమేం చూశాడో చెప్పండి.
2. మీరు ఏదైనా ఊరు వెళ్ళడానికి ఏమేం సిద్ధం చేసుకుంటారో చెప్పండి.
3. మీ ఊరిలో మీకు నచ్చిన విషయాలను చెప్పండి.

### చదవడం - వ్యక్తపరచడం

**పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**



హెలెన్ కెల్లర్ మన అందరిలా చూడలేదు. కాని స్పర్శ ద్వారా గ్రహిస్తుంది. ఆమె ఏమంటోందో ఆమె మాటల్లోనే చూడండి. పోకచెక్క నున్నదనాన్ని, దేవదారు వృక్షాల కరకుదనాన్ని నా స్పర్శతో గుర్తిస్తాను. వసంత కాలంలో కొత్త పరిమళాల పూలకోసం అన్వేషిస్తాను. పట్టువంటి ఆ పూలరెక్కల మృదుత్వాన్ని తాకినప్పుడు, వాటి సువాసనను ఆస్వాదించినప్పుడు చెప్పలేనంత ఆనందం కలుగుతుంది. ఒక చెట్టు కొమ్మకు చేతిని ఆనించగానే ఏదో ఒక పక్షి కుహూ కుహూ శబ్దాలు చెవుల్లో మారుమ్రోగుతాయి. సెలయేటి ప్రవాహంలో చేతిని ఉంచినప్పుడు వేళ్ల సందుల నుండి నీళ్ళు ప్రవహించడం నాకు పట్టరాని ఆనందాన్నిస్తుంది.

AP SCERT

1. హెలెన్ కెల్లర్ స్పర్శ ద్వారా ఏమేమి గుర్తించేది?

______________________________

2. హెలెన్ కెల్లర్ పూలను ఎలా వర్ణించింది?

______________________________

3. హెలెన్ కెల్లర్‌కి ఆనందాన్ని కలిగించినవి ఏవి?

______________________________

4. వసంత ఋతువులో ఏ పూలకోసం హెలెన్ కెల్లర్ అన్వేషించింది?

______________________________



https://amaravathiteacher.com

## పదజాలం

**పట్టిక ఆధారంగా వాక్యాలను తయారు చేయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| నేను | విజయవాడ | వెళ్ళి | దుర్గగుడి | చూశాను |
| | ధవళేశ్వరం | | కాటన్ బ్యారేజి | |
| | శ్రీకాకుళం | | శాలిహుండం | |
| | అరకు | | బొర్రా గుహలు | |
| | ఒంటిమిట్ట | | రామాలయం | |

APSCERT

## స్వీయరచన



1. జావేద్ లేఖను ఎవరికి రాసాడు?
2. మీరు చూసిన కొండ గురించి రెండు వాక్యాలు రాయండి.
3. నీటి బుగ్గ దగ్గర నుండి పాయలు ఎలా వస్తున్నాయి?
4. కొండపై నుండి ఊరిని చూసినప్పుడు మీకు కలిగిన అనుభూతిని రాయండి?
5. ఒక గ్రామం ప్రకృతి సమతుల్యంగా ఉండడానికి మనం ఏమి చేయాలో మీ మాటల్లో రాయండి.
6. రామం వాళ్ళ ఊరి చుట్టూ ఏమి ఉన్నాయో తెలుసుకున్నాం కదా! మరి మీ ఊరు చుట్టూ ఏమి ఉన్నాయో ఐదు వాక్యాలు రాయండి.

## సృజనాత్మకత

**ఊహించి రాయండి : మీరే అయితే ఏమి చెపుతారు?**

నేనే పుస్తకాన్ని అయితే : పుస్తకం : నాకు అట్ట వేసి జాగ్రత్తగా చూసుకో. రోజూ నన్ను చూడు. నాతో మాట్లాడు.

పుస్తకాల సంచి :      పెన్ :

స్కేలు :      ఏకరూప దుస్తులు :      బూట్లు :



https://amaravathiteacher.com

## ప్రశంస

విహారయాత్రకు వెళ్ళినప్పుడు అక్కడి పరిసరాలలో చెత్తాచెదారం వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలి. మీరు విహారయాత్రకు వెళ్ళినచోట మీ మిత్రులందరూ చెత్తకుండీని ఉపయోగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. వారిని ఎలా ప్రశంసిస్తారో రాయండి.

________________________________________

________________________________________

## భాషాంశాలు

**అ) కింది పేరాను చదవండి.**



రాజశేఖరం కొడుకు విజయ్. అతడు పెద్ద చదువులు చదువుకున్నాడు. మంచి ఉద్యోగం చేస్తున్నాడు. తన తాతగారిని చూడానికి సిద్ధాంతం గ్రామానికి వచ్చాడు. తాతగారి ద్వారా గ్రామ పరిస్థితులను తెలుసుకున్నాడు. అమ్మ చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. తన గ్రామానికి సేవ చేయాలనుకున్నాడు. గ్రామంలోని పాఠశాల, వైద్యశాల, చెరువు మొదలైన వాటిని చూశాడు. వాటికి మరమ్మతులు చేయించాడు. ఆ ఊరిలో ఒక కాలువ ఉంది. దాన్ని బాగుచేయించాడు. ఆ ఊరికి మంచి రహదారి వేయించాడు. గ్రామ సమస్యలు చాలావరకూ పరిష్కరించాడు.

పై పేరాలో వ్యక్తుల పేర్లు, ఊళ్ళ పేర్లు, వస్తువుల పేర్లు, ప్రదేశాల పేర్లు ఉన్నాయి కదా! ఇలా పేర్లను తెలిపే పదాలను **నామవాచకాలు** అంటారని తెలుసుకదా!

**ఆ) కింది వాక్యాలను చదవండి. నామవాచకాలను గుర్తించండి. వాటి కింద గీత గీయండి.**

1. సరళ మామిడిపండు తింటుంది.
2. కరీమ్ సెలవులకు పాలకొల్లు వెళ్లాడు.
3. చెల్లాయమ్మ అడవికి వెళ్ళి విస్తరాకులు తెచ్చింది.
4. శ్రీను కారులో తిరుపతి వెళ్లాడు.




**ఇ) కింది పేరాను చదవండి.**

"నేను గ్రామానికి సేవ చేస్తే, దేశానికి సేవ చేసినట్లే" అని మా అమ్మ ఎప్పుడూ చెప్పేది. అమ్మ మాటలను నేను శ్రద్ధగా వినేవాడిని. తన మాటలు నా మనసులో నాటుకున్నాయి. ఆ మాటలే నా ఔదార్యానికి బాటలు వేశాయి. నా గ్రామానికి సేవ చేయాలని సంకల్పం కలిగింది. మీరు కూడా మన గ్రామానికి సేవ చేయడానికి ముందుకు రావాలి.

AP SCERT



https://amaravathiteacher.com

పై పేరాలో గీత గీసిన పదాలను గమనించండి. ఇవన్నీ నామవాచకానికి బదులుగా వాడారు. వీటిని **సర్వనామాలు** అంటారు.

పై వాక్యాలలో **నేను-నా** అన్నవి ఉన్నాయి చూశారా ? **నేను** అన్నది సర్వనామ రూపం. **నా** అన్నది విభక్తి రూపం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| నేను-నా | నీవు-నీ | తాను-తన | తాము-తమ | వారు-వాళ్ళ | అవి-వాని/వాటి |
| మేము-మా | మనం-మన | మీరు-మీ | అతడు/వాడు-వాడి | అది-దాని | |

సర్వనామాల ద్వితీయా విభక్తి రూపాలు కింది విధంగా ఉంటాయి.

| | | | |
|---|---|---|---|
| నేను-నన్ను | మనం-మనల్ని | వాళ్ళు-వాళ్ళని | |
| మీరు-మిమ్మల్ని | నీవు-నిన్ను | తాము-తమర్ని | వాడు/అతడు - వాణ్ణి/అతన్ని |

**ఈ) కింది వాక్యాలను చదవండి. సర్వనామాల కింద గీతగీయండి.**

1. కిరణ్ గ్రామ సచివాలయంలో పని చేస్తున్నాడు. ఆయన కార్యాలయం నుండి సాయంత్రం ఇంటికి వస్తాడు.
2. రాణి, దివ్య స్నేహితులు. వాళ్ళు కలసి ఆటలు ఆడతారు.
3. మేరీ పాటలు పాడుతుంది. ఆమె పాటల పోటీలో బహుమతి గెలుచుకుంది.
4. లంబసింగి అందమైన ప్రదేశం. అది చాలా చల్లగా ఉంటుంది.



## ప్రాజెక్టు పని

కిరణ్‌కు తన తరగతి ఉపాధ్యాయిని "నా పాఠశాల - సమాచార సేకరణ" పై ప్రాజెక్ట్ ఇచ్చారు. కిరణ్ తన ప్రాజెక్టును కింది విధంగా ప్రదర్శించాడు.

విద్యార్థి పేరు : కె. కిరణ్

తరగతి : 5వ తరగతి    విషయం : తెలుగు

ప్రాజెక్టు పేరు : నా పాఠశాల - సమాచార సేకరణ

ఉపోద్ఘాతం : పాఠశాల మనకు జ్ఞానాన్ని, క్రమశిక్షణను నేర్పిస్తుంది. ఇక్కడ మనం చదువుకోవడమే కాకుండా మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుంది.

ప్రాజెక్టు లక్ష్యాలు : పాఠశాల గురించి వివరంగా తెలుసుకోవడం. పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు, సౌకర్యాలు గురించి తెలుసుకోవడం. పాఠశాల పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించుకోవడం.

AP SCERT



https://amaravathiteacher.com

అవసరమైన వస్తువులు : స్కెచ్ పెన్నులు, పాఠశాల ఫోటోలు, ఉపాధ్యాయుల పేర్ల జాబితా.

ప్రాజెక్ట్ పద్ధతి : సమాచార సేకరణ

**పాఠశాల వివరాలు**

పాఠశాల పేరు : మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల (యస్.ఎన్), గోపాలపురం.

స్థాపించిన సంవత్సరం : 1965 లో స్థాపించబడింది.

పాఠశాల సౌకర్యాలు : ఐదు తరగతి గదులు, స్మార్ట్ టీవీలు, ఆటస్థలం, ఆటసామాగ్రి, తాగునీటి సౌకర్యం, టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయి. గ్రంథాలయం కూడా ఉంది. బడిలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుంది. పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు పని చేయుచున్నారు.

విద్యార్థుల కార్యక్రమాలు : ఉదయం అసెంబ్లీ నిర్వహణ, పాఠ్యాంశాల బోధన, క్రీడలు, పాటలు, పండుగలు, వేడుకలు, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలు మొదలైనవి జరుగుచున్నాయి.

ఆశించిన ఫలితం : పాఠశాల గురించి పూర్తిగా తెలుసుకున్నాను. పాఠశాలపై ప్రేమ, గౌరవం పెరిగింది. భాషానైపుణ్యాలు పెంపొందాయి.

సంతకం :

కిరణ్ చేసిన ప్రాజెక్ట్‌ను చూసారు కదా. "నా తరగతి గది – సమాచార సేకరణ" అనే అంశం పై ప్రాజెక్ట్‌ను తయారు చేయండి. ప్రదర్శించండి.



## దీనిని కూడా తెలుసుకోండి

బొర్రాగుహలు ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు సమీపంలో ఉన్న ప్రసిద్ధ సహజ గుహలు. ఇవి సుమారు 150 మిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడిన సున్నపు రాళ్ల గుహలు. గుహలోని రాతి ఆకృతులు సున్నపు రాయితో (లైమ్‌స్టోన్) ఏర్పడి, అందమైన ఆకృతులు కలిగి ఉంటాయి. గుహల్లోని స్టాలక్టైట్స్ మరియు స్టాలగ్మైట్స్ ఆకారాలు దేవతల, జంతువుల రూపాలను పోలి ఉంటాయి. బొర్రాగుహలు ప్రకృతి సౌందర్యానికి, భూగర్భ శిలా నిర్మాణాలకు అద్భుతమైన నిదర్శనం. పర్యావరణ ప్రేమికులు, భూగర్భ పరిశోధకులు తప్పనిసరిగా చూసే ప్రదేశంగా ఇవి పేరుగాంచాయి. ఈ గుహలను 1807లో బ్రిటిష్ జియాలజిస్ట్ విలియం కింగ్ కనుగొన్నారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదవండి మరియు ఉపాధ్యాయుల నుండి మరింత సమాచారాన్ని తెలుసుకోండి.



AP SCERT



https://amaravathiteacher.com

## ధారణ చేద్దాం

జననీ జనకుల గొలుచుట
తనయునకును ముఖ్యమైన ధర్మము జననీ
జనకుల గొల్చుట కంటెను
దనయున కభ్యధికమైన ధర్మం గలదే

**భావం :-** తల్లిదండ్రులను సేవించడం కంటే కుమారునికి మరే ఇతర ముఖ్యమైన ధర్మం లేదు. పిల్లలకు తల్లిదండ్రులను సేవించుటకు మించిన ముఖ్యమైన పని మరొకటి లేదు.

- శ్రీనాథుడు

## చదువుదాం

### ఐక్యతా ప్రతిమ



భారతదేశ సమైక్యతకు పాటుపడి ఉక్కుమనిషిగా పేరు పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ రూపంలో నిర్మించిన ఒక స్మారక కట్టడం పేరు స్టాట్యూ ఆఫ్ యూనిటీ. దీనిని తెలుగులో ఐక్యతా ప్రతిమ లేక ఐక్యతా విగ్రహం అని అంటారు. ఈ విగ్రహాన్ని గుజరాత్‌లో సర్దార్ సరోవర్ డ్యామ్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించారు. దీని ఎత్తు 182 మీటర్లు. ఇది ప్రపంచంలో ఎత్తయిన విగ్రహం. ఈ స్టాట్యూ ఆఫ్ యూనిటీ నిర్మాణానికి 3 ఏళ్ల 9 నెలల సమయం పట్టింది. రూ. 2979 కోట్లు ఖర్చుయ్యాయి. ఈ విగ్రహ నిర్మాణానికి 3 వేల మంది కార్మికులు, 300 మంది ఇంజనీర్లు శ్రమించారు. ఈ విగ్రహాన్ని రామ్ సుతార్ (93) అనే శిల్పి రూపకల్పన చేశారు. విగ్రహం గ్రౌండ్ లెవల్‌లో మ్యూజియం, మెమోరియల్ గార్డెన్ ఏర్పాటు చేశారు. లిఫ్ట్‌ల ద్వారా సందర్శకులు విగ్రహం లోపలి భాగం నుంచి 157 మీటర్ల ఎత్తు వరకు వెళ్లొచ్చు. పటేల్ విగ్రహం ఛాతి భాగంలో అద్భుతమైన గ్యాలరీ ఏర్పాటు చేశారు. ఒకేసారి 200 మంది సందర్శకులు నిలబడి చూసేందుకు వీలుగా ఉండడమే కాకుండా వింధ్యా సాత్పురా పర్వతాల అందాలను చూడవచ్చు. ఈ విగ్రహంతో పాటు విజిటింగ్ సెంటర్, కన్వెన్షన్ సెంటర్, గార్డెన్ హోటల్, అమ్యూజ్మెంట్ పార్క్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ లాంటివి కూడా అందుబాటులో ఉండేటట్లుగా అలాగే భారీ రెస్టారెంట్లు, పార్కులు, విలాసవంతమైన హోటళ్ళు ఏర్పాటు చేశారు. అలాగే ఐదు కిలోమీటర్లు బోట్ షికారు కూడా ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణ.

AP SCERT



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

**అ) కింది వాక్యంలో గీతగీసిన పదానికి అర్థాన్ని రాయండి.**

1. ఒక పనిని ప్రారంభించడం ఎంత ముఖ్యమో, ముగించడం కూడా అంటే ముఖ్యం.

జ. ____________________

2. కింది పదాలతో సొంత వాక్యాలను రాయండి.

విశేషాలు : ____________________

సూర్యకాంతి : ____________________

3. వాక్యాన్ని చదవండి. సర్వనామాన్ని గుర్తించండి.

మేము అందరం కలసి అమరావతి వెళ్ళాము. (    )

అ) అందరం　　ఆ) కలసి　　ఇ) అమరావతి　　ఈ) మేము

**ఆ) కింది పేరాను చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

సెలవు రోజుల్లో సరదాగా గడపడానికి బీచ్‌లకు వెళుతుంటారు. బీచ్‌కు వెళ్ళినప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఖచ్చితంగా పెద్దలతో కలసి మాత్రమే వెళ్ళాలి. లోతైన నీటిలోనికి వెళ్ళకూడదు. ప్రమాదాలు జరుగుతాయి. బీచ్‌లో ఉండే హెచ్చరిక జెండాలను గమనించాలి. ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో హెచ్చరిక జెండాలో ఉంటుంది.

1. బీచ్‌లకు వెళ్ళేటప్పుడు పిల్లలు ఎవరితో కలసి వెళ్ళాలి?

జ. ____________________

2. లోతైన నీటిలోనికి ఎందుకు వెళ్ళకూడదు?

జ. ____________________

3. హెచ్చరిక జెండాలు ఏమి తెలియచేస్తాయి? (    )

అ) ఆటస్థలం　　ఆ) సురక్షితమైన ప్రదేశం

ఇ) ప్రమాదాలు జరిగే స్థలం　　ఈ) తినుబండారాల స్థలం

4. ఎవరి సూచనలు తప్పక పాటించాలి?

జ. ____________________

**ఇ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. ఊరివాళ్ళు కామధేనువుగా దేనిని భావిస్తారు?

జ. ____________________

AP SCERT



https://amaravathiteacher.com

2. రాత్రి పూట ఆకాశం వైపుకు చూస్తే ఏమేమి కనిపిస్తాయి?

జ. ______________________________

______________________________

3. వినాలేగాని ప్రకృతిలో ప్రతి శబ్దం అద్భుతమైనదే అని ఉంది కదా! ప్రకృతిలో మనం వినే శబ్దాలు రాయండి?

జ. ______________________________

4. ప్రకృతిని ప్రేమించడం అంటే ఏమిటి? కొండవాగు పాఠం ద్వారా మీరు ఏమి నేర్చుకున్నారు?

జ. ______________________________

______________________________

5. పర్యావరణ పరిరక్షణకు మీరు చేసే పనుల జాబితాను రాయండి.

జ. ______________________________

______________________________

AP SCERT

**ఈ) చిత్రాన్ని చూడండి. దాని గురించి నాలుగు వాక్యాలు రాయండి.**



______________________________

______________________________

______________________________

______________________________



https://amaravathiteacher.com

# 4 జయగీతం

I2Q1W1

**అభ్యసన ఫలితాలు :**

- గేయ భావాన్ని సొంతమాటల్లో చెప్పగలరు. (CG1)
- పాఠం, అపరిచిత కవిత చదివి అర్థంచేసుకుంటారు. ప్రశ్నలకు జవాబులు రాయగలరు. (CG2)
- భవిష్యత్‌లో ఏమి అవ్వాలనుకుంటున్నారో రాయగలరు విశేషణాలు, క్రియలు గుర్తించగలరు. (CG3)
- పదాలకు అర్థాలు జతచేసి, రాయగలరు. (CG4)
- భారత రాజ్యాంగం గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదువగలరు. (CG5)



**చిత్రం చూడండి. ఆలోచించి మాట్లాడండి.**

1. చిత్రంలో ఏం జరుగుతున్నది?
2. ఎవరెవరు ఉన్నారు? ఇలాంటివి మీ పాఠశాలలో ఏమేమి జరుగుతాయి?
3. మీకు తెలిసిన దేశ నాయకుల గురించి చెప్పండి.

## కవి పరిచయం

**బోయి భీమన్న ( 1911 - 2005)**



బోయి భీమన్న కవి, నాటకకర్త. 'పాలేరు', 'కూలిరాజు' వంటి నాటికలు, 'గుడిసెలు కాలిపోతున్నాయి', 'మధుగీత' వంటి ఖండకావ్యాలు రచించారు. వీరు పద్యం, పాట, వచనం మూడింటిలోను సిద్ధహస్తులు. 'పాలేరు నుంచి పద్మశ్రీ వరకు' అన్నది వీరి స్వీయచరిత్ర. వీరు కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం పొందారు.



https://amaravathiteacher.com

# జయగీతం

జయ జయ జయ అంబేడ్కర!
జయ దళిత జన స్వరా!
జయ మానవ మందారా!
జయభారత భాస్కరా! ॥ జయ ॥

నవ భారత సంవిధాన
ధర్మ పథక నిర్మాతా!
భువి సమస్త పీడిత జన
దుఃఖశాంతి తథాగతా! ॥ జయ ॥

వేదాలను శోధించి
వేదాంతము నధిగమించి
మనిషి మనిషిగా బ్రతుకుటె
మహితమన్న మహాశయా ॥ ॥ జయ ॥

అస్పృశ్యత రూపుమాపి
అగ్ర అంత్య భేదముడిపి!
నిష్కల భారత జాతికి
నీడయైన బోధిప్రియ ॥ ॥ జయ ॥



APSCERT



https://amaravathiteacher.com

జాతీయ సమైక్యానికి
మతాతీత రాజ్యానికి
ప్రజాస్వామ్య ధర్మానికి
ప్రాణమైన సంఘర్షీ! ॥ జయ ॥

జగతికి స్వేచ్ఛా సమతా
సౌభ్రాత్రములను కూర్పగ
జన్మమెల్ల పోరాడిన
జనగణ విప్లవ యోద్ధా! ॥ జయ ॥

అంధకాలమున పుట్టి
అవనికి దీపము పెట్టి
పంకమును మథించి మహికి
పరిమళ మొసగిన సూరీ! ॥ జయ ॥

రాళ్ళకు జీవము పోసి
మ్రోళ్ళను చిగురింప జేసి,
మట్టినుండి మానవులను
మలచిన కారణజన్మా! ॥ జయ ॥



AP SCERT



https://amaravathiteacher.com

## పదాలు-అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| భాస్కరా! | = | సూర్యుడా! | అస్పృశ్యత | = | అంటరానితనం |
| సంవిధానం | = | రాజ్యాంగం | అంత్య | = | చివర |
| తథాగతా! | = | బుద్ధుడా! | ఉడిపి | = | తొలగించి |
| వేదాంతము | = | ఉపనిషత్తులు | సౌభ్రాత్రం | = | సోదరభావం |
| మథించి | = | చిలికి | పంకం | = | బురద / మట్టి |
| జగతి | = | లోకం | మ్రోళ్ళు | = | ఆకులు రాలిన చెట్లు |
| శోధించి | = | పరిశీలించి | సంఘర్షణ | = | మథనపడు |
| మహితము | = | గొప్పతనము | నిష్కుల | = | కులము లేని |

# ఇవి చేయండి



## వినడం - ఆలోచించి మాట్లాడటం



1. గేయాన్ని రాగయుక్తంగా పాడండి.
2. నవభారత సంవిధాన నిర్మాత ఎవరు?
3. గేయ సారాంశాన్ని సొంత మాటల్లో చెప్పండి?



## చదవడం - వ్యక్తపరచడం



**అ) ఈ కవితను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.**

పొద్దున సూర్యుడు నవ్వుతుంటే, పక్షులు గానం మొదలుపెడితే
తేమతో తడిసిన ఆ ఆకులు, వెండి ముత్యాల్లా మెరిసిపోయే
గాలి తాకి వృక్షాలు ఊగుతుంటే, హృదయం తేలికగా మారిపోయే
మొక్కల సువాసన మనసుని తాకి, కొత్త ఆశలు రగిలించే
వర్షం చినుకులు చిందిస్తే, భూమి పరిమళం వెదజల్లె
ప్రకృతి మన తల్లి లాంటిది, అమ్మ ప్రేమ ఎప్పటికీ తరగనిది.



1. పక్షులు ఎప్పుడు గానం మొదలుపెడతాయి?

_______________________________________________

2. గాలి తాకి వృక్షాలు ఊగుతుంటే మన హృదయం ఎలా మారుతుంది?

_______________________________________________

3. ఈ కవిత ఆధారంగా మనం ప్రకృతి పట్ల ఎలా ప్రవర్తించాలి? ( )

అ) ప్రకృతిని ప్రేమించి కాపాడుకోవాలి ఆ) ప్రకృతిని నిర్లక్ష్యం చేయాలి
ఇ) చెట్లను నరికివేయాలి ఈ) దానిని గురించి పట్టించుకోకూడదు

AP SCERT



https://amaravathiteacher.com

## పదజాలం

**అ) గేయం చదవండి. కింది పదాలు - అర్థాలు జతపరచండి.**

| | | | |
|---|---|---|---|
| 1) | సంవిధానం | ( ) | అ) పండితుడు |
| 2) | తథాగతుడు | ( ) | ఆ) ఉపనిషత్తులు |
| 3) | వేదాంతము | ( ) | ఇ) వీరుడు |
| 4) | యోద్ధ | ( ) | ఈ) బుద్ధుడు |
| 5) | సూరి | ( ) | ఉ) రాజ్యాంగం |

**కింది వాక్యంలో గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి.**

1. జగతిలో మనుషులంతా సమానమే. ( )

అ) బడి  ఆ) ఇల్లు  ఇ) గుడి  ఈ) లోకం

## స్వీయరచన

1. అంధకాలం అంటే ఏమిటి?
2. కవి వేటిని రూపుమాపాలని కోరారు?
3. ఎలా బతకడం గొప్ప విషయమని అంబేద్కర్ చెప్పాడు?
4. మీ తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థికి నీవు ఏవిధంగా సహాయం చేస్తావు?
5. భవిష్యత్తులో నీవు ఏమవ్వాలనుకుంటున్నావు? దానికి నీవు ఏంచేస్తావు?
6. డా॥ బి.ఆర్.అంబేద్కర్ గురించి రాయండి.

AP SCERT

## సృజనాత్మకత

బాలకార్మిక నిర్మూలనకు నినాదాలు తయారు చేయండి.

______________________________

______________________________

______________________________

______________________________






https://amaravathiteacher.com

## ప్రశంస

మీ మిత్రుని కుటుంబం ఎన్నో కష్టాలలో ఉంది. అతడు ఏ మాత్రం నిరుత్సాహ పడకుండా ప్రతిరోజూ బడికి వస్తున్నాడు. చదువుపై ఆసక్తి కోల్పోకుండా ముందుకు సాగుతున్న మీ మిత్రుని ఎలా అభినందిస్తావో రెండు వాక్యాలు రాయండి.

______________________________________________

______________________________________________

## భాషాంశాలు

**అ) కింది పేరాను చదవండి. గీత గీసిన పదాలను గమనించండి.**

ప్రశాంత్ సంగీత పాఠశాలకు వెళ్ళాడు. లోపలకు అడుగు పెట్టగానే వినసొంపైన సంగీత ధ్వనులతో స్వాగతం పలుకుతున్నట్లుగా అనిపించింది. అక్కడ ఒక గదిలో చిన్న, పెద్ద వీణలు వరుసగా ఉన్నాయి. ఒక చోట పిల్లలు అందమైన నృత్యం చేస్తున్నారు. మరొక చోట చక్కని పిల్లన గ్రోవులు కనబడ్డాయి. ఇంకొక చోట పిల్లలు శ్రావ్యమైన పాటలు పాడుతున్నారు. మరొకచోట మృదంగం వాయిస్తున్నారు. ప్రశాంత్‌కు మంచి కచ్చేరీకి వెళ్ళిన అనుభూతి కలిగింది.

పై పేరాలో గీతలు గీసిన పదాలు నామవాచక గుణాలను తెలియచేసే పదాలు. ఇలా నామవాచక గుణాలను తెలిపే పదాలను **విశేషణాలు** అంటారు.

**ఆ) ఈ కింది వాక్యాలను చదవండి. సరైన విశేషణాలు రాయండి.**

(ప్రాచీన, నల్లని, ఎర్రని, కొత్త, శ్రావ్యమైన, అందం)

1. రాము ____________ చొక్కా తొడుక్కున్నాడు.
2. ఆకాశం ______________ మబ్బులతో ఉంది.
3. జయంతి ______________ కలం కొన్నది.
4. తోలు బొమ్మలాట ______________ కళారూపం.
5. స్వర్ణ ______________ పాట పాడుతుంది.
6. ప్రకృతి సోయగాలు ఎంతో ______________ గా ఉన్నాయి.



AP SCERT



https://amaravathiteacher.com

**ఇ) కింది పేరాను చదవండి. గీత గీసిన పదాలను గమనించండి.**



అమల ఉదయం నిద్ర లేచింది. కాలకృత్యాలు తీర్చుకున్నది. రాత్రి మిగిలిపోయిన ఇంటిపని పూర్తి చేసింది. అమ్మను అన్నం పెట్టమని అడిగింది. భోజనం చేసింది. పుస్తకాలు సర్దుకుంది. బడికి వెళ్ళింది.

పై పేరాలో గీతలు గీసిన పదాలు పనులను తెలిపేవి. ఇటువంటి పదాలను **'క్రియలు'** అంటారు. ఈ కింది వాక్యాలను చదవండి. ఖాళీలను సరైన క్రియతో పూరించండి.

1. తాతయ్య కథ ______________
2. అనూష పుస్తకం ______________
3. పుస్తకం బల్లపై ______________
4. ఏనుగు చెరుకుగడ ______________
5. రవి చిత్రాలు ______________

AP SCERT

**ఈ) కింది వాక్యాలు చదవండి. క్రియాపదానికి ముందు కూడా కొన్ని విశేషణాలు వస్తాయి. వీటిని క్రియా విశేషణాలు అంటారు.**

ఉదా : రాము పాట చక్కగా పాడాడు.

**కింది వాక్యాలలో క్రియాపదాల ముందు సరైన విశేషణ పదాన్ని చేర్చి రాయండి.**

**(గబగబ, వేగంగా, అందంగా, నెమ్మదిగా)**



1. పవన్ ______________ పరిగెడుతాడు.



2. సిద్ధార్థ చెట్టుపైకి ______________ ఎక్కాడు.



3. తేజు ______________ నాట్యం చేస్తుంది.



4. గౌతమ్ ______________ నడుస్తున్నాడు.



https://amaravathiteacher.com

ఉ) కింది ప్రశ్నలు చదవండి సరైన జవాబులు గుర్తించండి.

1. కింది వాటిలో విశేషణం కాని దాన్ని గుర్తించండి. ( )

అ) ఎర్రని ఆ) పెద్ద ఇ) చిన్న ఈ) బావి

2. కింది వాటిలో వస్తువు యొక్క పరిమాణాన్ని సూచించే విశేషణాన్ని గుర్తించండి. ( )

అ) చిన్న బొమ్మ ఆ) తీపి జిలేబి ఇ) ఎరుపు చొక్కా ఈ) అందమైన పువ్వు

3. కింది వాటిలో క్రియా పదాన్ని గుర్తించండి. ( )

అ) వచ్చాడు ఆ) రవి ఇ) బడి ఈ) పక్షి

4. 'అందమైన పుస్తకం' అనే వాక్యంలో విశేషణం దేనిని తెలుపుతుంది. ( )

అ) పుస్తకం పేరును ఆ) పుస్తకం యొక్క పరిమాణాన్ని

ఇ) పుస్తకం యొక్క రూపాన్ని ఈ) పుస్తకం యొక్క సంఖ్యను

5. ఒకే వాక్యంలో రెండు విశేషణాలున్న వాక్యాన్ని రాయండి.

________________________________

6. రాము పాట పాడాడు.
గీత గీసిన పదం ఏ భాషాభాగానికి చెందినది?

________________________________

7. ఉపాధ్యాయుడు విద్యార్థులను 'క్రియా పదం' ఉపయోగించి సొంత వాక్యాలు రాయమని చెప్పారు. వాళ్ళు కింది విధంగా రాశారు. మీరైతే ఏమని రాస్తారు?

లక్ష్మి : అనిత గుణవంతురాలు.
గణేష్ : మా అన్నయ్య మంచివాడు.
అనిత : లక్ష్మికి పొడవైన జడ ఉంది.
రఫీ : గణేష్ ధనవంతుడు.
______ : ____________________

8. కింది వాటిని జతపరచండి.

అ) గుణాలు తెలిపే పదాలు ( ) ఎ) సర్వనామాలు
ఆ) పనిని తెలిపే పదాలు ( ) బి) నామవాచకాలు
ఇ) పేర్లను తెలిపే పదాలు ( ) సి) క్రియా పదాలు
ఈ) పేర్లకు బదులుగా వాడే పదాలు ( ) డి) విశేషణాలు


AP SCERT
https://amaravathiteacher.com

## ప్రాజెక్టు పని

"పాఠశాల గ్రంథాలయం – సమాచార సేకరణ" అనే అంశంపై ప్రాజెక్టును తయారు చేయండి. ప్రదర్శించండి.

## దీనిని కూడా తెలుసుకోండి

జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం ఎందుకు జరుపుకుంటామో తెలుసా!

భారత రాజ్యాంగం మన దేశానికి ప్రాణం వంటిది. ఇది భారతదేశాన్ని ప్రజాస్వామ్య, సార్వభౌమ, సామాజిక, లౌకిక, గణతంత్ర దేశంగా ప్రకటిస్తుంది. రాజ్యాంగాన్ని రూపొందించే ప్రక్రియ 1946లో ప్రారంభమై, 1949 నవంబర్ 26న ఆమోదించబడి, 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది. అందువల్ల జనవరి 26ను గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్ డే)గా జరుపుకుంటాము. ఇది ఒక జాతీయ పండుగ. డా. బి.ఆర్. అంబేద్కర్‌గారు రాజ్యాంగ రూపకర్తగా పేరుగాంచారు. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదవండి. ఉపాధ్యాయుల నుండి మరింత సమాచారాన్ని తెలుసుకోండి.




APSCERT

## ధారణ చేద్దాం

అక్షరంబు వలయు కుక్షి జీవనులకు
అక్షరంబు జిహ్వకిక్షురసము
అక్షరంబు తన్ను రక్షించుగావున
అక్షరంబు లోకరక్షితంబు

భావం: మానవులకు చదువు కావాలి. చదువనేది మన నాలుకకు చెరుకు రసం వంటిది. చదువుకుంటే ఆ చదువు మనల్ని రక్షిస్తుంది. కాబట్టి ఆ చదువును మనం కాపాడుకుందాం.

– చాటుపద్యము



https://amaravathiteacher.com

# కలెక్టరైన పశువుల కాపరి

విజయమెప్పుడూ గెలుపోటముల కోసం ఆశించకుండా ప్రయత్నించేవారినే వరిస్తుంది. హరివంశరాయబచ్చన్ రాసిన ఈ కవిత తమిళనాడు నివాసితురాలు సి. వనమతి అక్సర్ ఆశయానికి ఖచ్చితంగా సరితూగుతుంది. చిన్నతనంలో పశువులను కాసిన ఈమె జిల్లా అధికారి కావాలని కలలు కనేది. ఆమె కన్న కలలు ఆమెలో శ్రమకు, శ్రద్ధకు తలవంచాయి.



తమిళనాడులోని ఈ రోడ్డులో ఉంటున్న వనమతి చదువు, పశువులను మేపడంతోనే తన సమయమంతా గడిపేది. అట్టడుగు మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన వనమతికి తన కలలకు మించిన ఆస్తిలేదు. ఆ కలలను సాకారం చేసుకోవటం అంత తేలికకాదని తెలిసినా వెనుకడుగు వెయ్యలేదు. తమ జిల్లా కలెక్టర్‌ను యువకుల నుంచి, ముసలివాళ్ల వరకూ అందరూ గౌరవంగా చూడటం చూసి, తనూ కలెక్టర్ అవ్వాలనుకున్నారు. ఇదే ఈమెకు మొట్టమొదటి ప్రేరణ.

ఈ ప్రేరణతోనే తన వంతుగా సమాజానికి ఏదైనా చెయ్యాలనుకున్నారు. దీనితో పాటు "గంగా యమున సరస్వతి" టీవి సీరియల్లో ఐఎఎస్ ఆఫీసర్ కీలకపాత్ర ఈమెకు ప్రేరణనిచ్చింది. మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తూ ఉండేవారు. 2015 సంవత్సరానికి ముందు ఈమె మూడుసార్లు యూపిఎస్సీలో ర్యాంకు కోసం ప్రయత్నించారు. ప్రతిసారి ఒకటి, అర మార్కుల తేడాతో మంచి ర్యాంకుకు దూరమైనప్పటికీ ఎప్పుడూ ఈమె నిరాశ చెందలేదు సరికదా మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తూ ఉండేవారు. అనుకోకుండా అదే సంవత్సరం చివరి జాబితాలో ఈమె ఎంపికయ్యారు. 1,236 మంది ఎంపికైన అభ్యర్థులలో స్థానాన్ని దక్కించుకున్నారు. ప్రయత్నిస్తే సాధించలేనిది లేదని నిరూపించారు. ఈ సంతోషం ఎంతోసేపు నిలబడలేదు. వనమతి తండ్రి వెన్నుపూసలో ఎముక నలిగిపోవడంతో ఆసుపత్రిలో చేర్చారు. ఇంటర్వ్యూ పూర్తిచేసుకుని కొంతకాలం తన తండ్రితో ఆసుపత్రిలో ఉన్నారు. కష్టాలన్నీ వచ్చిపోయే తుఫానుల్లాంటివని వీటిని దాటుకుంటూ ముందుకు వెళితేనే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరగలమంటారు ఈమె. తన విజయానికి కారణం తన తల్లిదండ్రులేనని గర్వంగా చెబుతారు. వారి కుటుంబ సంప్రదాయం ప్రకారం ఆడపిల్లకు చాలా త్వరగా పెళ్లిచేసి అత్తారింటికి పంపించేస్తారు. అయినప్పటికీ ఈమె తల్లిదండ్రులు దీనికి విరుద్ధంగా తన చదువుకు సహకరించడమే కాకుండా తన కలలు సాకారమవ్వాలని తమ వంతు ప్రేరణనందించారు. "మా నాన్నగారు కారు డ్రైవరు. చదువుకున్న వారంటే ఆయనకెంతో గౌరవం. ఆగౌరవమే నన్నిప్పుడు ఉన్నత స్థానంలో నిలబెట్టింది. కేవలం విద్య మాత్రమే ఈ సమాజంలో హోదాతో కూడిన గౌరవాన్ని సంపాదించి పెడుతుంది. కష్టంతో సంపాదించుకున్న గౌరవం నలుగురికి స్ఫూర్తినివ్వడంతో పాటు నలుగురిలో మనల్ని మనిషిగా నిలబెడుతుందని" గర్వంగా చెప్పారు. లాల్ బహదూర్ శాస్త్రి ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పూర్తిచేసుకున్నాక ఈమెను మొదట మహారాష్ట్ర జిల్లా అధికారిగా నియమించారు.

AP SCERT



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

**అ) కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. కింది వాక్యంలో గీతగీసిన పదానికి అర్థాన్ని రాయండి.

ఈ <u>జగతి</u>లో నీతి, నిజాయితీలు ముఖ్యం.

జ. ______________________________

2. కింది పదంతో సొంతవాక్యాన్ని రాయండి.

రాజ్యాంగం : ______________________________

3. వాక్యాన్ని చదవండి. విశేషణాన్ని గుర్తించండి.

గుర్రం చాలా వేగంగా పరుగెడుతుంది. ( )

అ) గుర్రం ఆ) చాలా ఇ) వేగంగా ఈ) పరుగెడుతుంది

**ఆ) కింది పేరాను చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

బాల్యవివాహం అంటే పిల్లలకు చిన్న వయస్సులోనే పెళ్లి చేయడం. ఇది పిల్లల చదువు, ఆరోగ్యం, భవిష్యత్తుకు చాలా హానికరం. బాల్యవివాహం వల్ల అమ్మాయిలకు శారీరక, మానసిక సమస్యలు వస్తాయి. చదువు మధ్యలో ఆగిపోతుంది. పిల్లలకు తమ కలలను నెరవేర్చుకునే అవకాశం తగ్గిపోతుంది. బాల్యవివాహం చట్టవిరుద్ధం.

1. బాల్యవివాహం అంటే ఏమిటి?

జ. ______________________________

2. బాల్యవివాహం వల్ల పిల్లలకు కలిగే రెండు నష్టాలు రాయండి.

జ. ______________________________

______________________________

3. బాల్యవివాహం గురించి సరైన వాక్యం ఏది? ( )

అ) ఇది మంచిది ఆ) ఇది అవసరం ఇ) ఇది చట్టవిరుద్ధం ఈ) ఇది సరదా

**ఇ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. మీఊరిలో చదువుకోవడానికి ఏయే అవకాశాలు ఉన్నాయి?

జ. ______________________________

______________________________

AP SCERT



https://amaravathiteacher.com

2. మనం సోదరభావం ఎందుకు కలిగి ఉండాలి?

జ. ______________________________________________

______________________________________________

3. మీ స్నేహితులలో ఉండే మంచి గుణాలను రాయండి.

జ. ______________________________________________

______________________________________________

______________________________________________

4. విద్య లేకపోతే పిల్లల జీవితం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.

జ. ______________________________________________

______________________________________________

______________________________________________

5. ఒక పిల్లవాడు చదువుకోవాలని కోరుకుంటే మనం అతనికి ఏ విధంగా సహాయం చేయాలి?

జ. ______________________________________________

______________________________________________

______________________________________________

AP SCERT

**ఈ) పనిలో ఉన్న పిల్లాడిని బడికి తీసుకురావడానికి కృషిచేసిన మీ మిత్రుని ఎలా ప్రశంసిస్తారో రాయండి.**



https://amaravathiteacher.com

# 5 జానపద కళ - తోలు బొమ్మలాట

**అభ్యసన ఫలితాలు :**

- తోలుబొమ్మలాడించడంలో కళాకారులు పాటించే నియమాలను వివరించగలరు. (CG1)
- పాఠాన్ని చదివి అర్థంచేసుకుంటారు. (CG2)
- ప్రశ్నార్థక వాక్యాలను, సమాపక, అసమాపక క్రియలను తెలుసుకుంటారు. (CG3)
- కర్త, కర్మ, క్రియల గురించి తెలుసుకుంటారు. (CG3)
- సంఘటనలోని అంశాలను మార్చి రాయగలరు. (CG3)
- వాక్యాలను చదివి సరైన జవాబులను గుర్తించగలరు. (CG4)
- కార్టూన్ల గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదవగలరు. (CG5)

H7X7V1



**చిత్రం చూడండి. ఆలోచించి మాట్లాడండి.**

1. చిత్రంలో ఏం జరుగుతున్నది?
2. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏమేమి చేస్తున్నారు?
3. ఇలాంటి ప్రదర్శనలు మీరు ఇంకా ఏమేమి చూశారు?

## కవి పరిచయం

ఈ పాఠానికి కె.వి. రామకృష్ణ రచించిన "తోలుబొమ్మలాట" వ్యాసం ఆధారం.



https://amaravathiteacher.com

# జానపద కళ - తోలుబొమ్మలాట

**థాధిమి థకధిమి తోలు బొమ్మ**
**దీని తమాషా చూడరా మాయబొమ్మ**

పిల్లలూ! మీరు ఎప్పుడైనా తోలుబొమ్మలాట గురించి విన్నారా! అది మన ప్రాచీన జానపద కళ. ఎందరో గొప్పగొప్ప కళాకారులు వందల సంవత్సరాలుగా తోలు బొమ్మలాట కళకు జీవం పోశారు. మనం తోలుబొమ్మలాట గురించి తెలుసుకుందామా!

'తొంభై ఆమడలైనా వెళ్ళి తోలు బొమ్మలాట చూడాలి' అనే ప్రాచీన నానుడి వలన ఆనాటి గ్రామీణ జీవితాలలో తోలుబొమ్మలాట కెంత ప్రాముఖ్యం ఇచ్చారో తెలుస్తున్నది. తోలుబొమ్మలాట క్రీ.పూ. 3వ శతాబ్దం నాటికే తెలుగు ప్రాంతంలో ప్రచారంలో ఉన్నట్టు తెలుస్తున్నది.

మన ఆంధ్రలో తూర్పుగోదావరి, వై.ఎస్.ఆర్. కడప, అనంతపురం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో తోలు బొమ్మలాట కళాకారులు ఉన్నారు. మహారాష్ట్ర నుండి వలస వచ్చిన ఆరె కులస్థుల నుండి ఈ తోలుబొమ్మలాట ఇతర కులస్థులు నేర్చుకున్నారు.



AP SCERT



https://amaravathiteacher.com



తోలుబొమ్మల తయారీలో జంతుచర్మాలను ఉపయోగిస్తారు. ఇవి అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటాయి. తోలుబొమ్మలు ఒక అడుగు నుండి నాలుగైదు అడుగుల ఎత్తు వరకు తయారు చేసుకుంటారు.

ప్రకృతి పరంగా దొరికే మోదుగ పువ్వు, బంక, దీపపు మసి వంటి సహజ సిద్ధమైన రంగులను తోలుబొమ్మలకు వాడడం వల్ల వాటికి ఎటువంటి హాని జరగకుండా ఉంటుంది. బొమ్మలను తెరమీద ఆడించటానికి అనుకూలంగా వెదురుబద్దను బొమ్మ మధ్య భాగంలో కడతారు. బొమ్మను ఆడించటానికి ఈ వెదురు బద్దే ఆధారంగా ఉంటుంది.

మూడువైపుల మూసి ఉన్న పందిరి వేసి, ముందువైపు తెర లాగ పల్చటి తెల్లని బట్ట కడతారు. ప్రదర్శనకు ఆరు నుంచి ఎనిమిది మంది కళాకారులు ఉంటారు. కథలో స్త్రీ పాత్ర వచ్చినపుడు స్త్రీలు, పురుష పాత్ర వచ్చినపుడు పురుషులే పాట పాడుతారు. వంతలు హార్మోనియం, మద్దెల, తాళాలు వాయిస్తూ వంతపాడతారు.

తోలుబొమ్మలాటలో చెప్పే భాగవత కథల్లో ఎక్కువగా భక్త ప్రహ్లాద, సావిత్రి, కృష్ణలీలలు మొదలైనవి మూడు రోజుల పాటు ప్రదర్శిస్తారు. రామాయణ, భారత, భాగవత కథా వస్తువులతో పాటు సమాజానికి అవసరమైన వేమన, సుమతి, నీతి శతకాలలోని పద్యాలను, శ్లోకాలను, సూక్తులను, నీతి వాక్యాలను, సామెతలను సందర్భానుసారంగా ఉపయోగిస్తారు.

కథా ప్రారంభానికి ముందుగా గణపతికి ప్రార్థన చేస్తారు. తోలు బొమ్మలాటలో ప్రదర్శన నాటరాగంతో ప్రారంభించి, సురభిరాగంతో ముగిస్తారు.



https://amaravathiteacher.com



పిల్లలూ! తోలుబొమ్మలాటలో ముఖ్యంగా పిల్లలను, ఇతర సామాన్య జనాన్ని నవ్వించే రెండు హాస్య పాత్రలు ఉంటాయి. అవి కేతిగాడు, బంగారక్క, కేతిగాడినే 'జుట్టు పోలిగాడు' అని కూడా అంటారు. వీరు ప్రదర్శన మధ్యలో ప్రత్యక్షమై, చమత్కారంగా మాట్లాడుతూ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుంటారు.

ఈ కళాకారుల కుటుంబాలలో చిన్నప్పటి నుంచీ పిల్లలకు ఈ కళపై శిక్షణను ఇస్తారు. తోలుబొమ్మలు తయారు చేయడం వాటిని ఆడించడం, పద్యాలు, పాటలగానం, సంభాషణలు పలికే తీరు తదితర అంశాలపై తర్ఫీదునిస్తారు. తోలుబొమ్మలాటలో ప్రదర్శించే కథలు, గాథలు, పుస్తక రూపంలో ఉండవు. కనుకనే పిల్లలు వీటిని ముఖతః పారాయణం (ఒకరు చెపుతుంటే విని నేర్చుకోవడం) చేస్తారు. ఇందుకు వారికి మంచి జ్ఞాపకశక్తి కావాలి. ప్రదర్శనా నైపుణ్యం కూడా కావాలి. ఏ కళారూపమైనా రక్తి కట్టేది కళాకారుని నైపుణ్యంతోనే!

కళల ద్వారా మానవనాగరికత ప్రతిబింబిస్తుంది. జానపద కళలు ఒకతరం నుంచి మరొక తరానికి శ్రుత పాండిత్యంతో ప్రవహిస్తూ ఉంటాయి. ఈ కళలు కాలగర్భంలో కలిసిపోకుండా కొందరు పరిశోధకులు గ్రంథస్థం కూడా చేస్తున్నారు. పగటివేషాలు, కోలాటాలు, బుర్రకథ, ఒగ్గుకథ, జముకులకథలు వంటి ఎన్నో జానపదకళలను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిది.

సంస్కృతిని కాపాడుకోవడం మన కర్తవ్యం. కాబట్టి పిల్లలూ... వివిధ జానపద కళారూపాల పాటలు, నృత్యాలు నేర్చుకుని, ప్రదర్శించి, కళలను ఆదరిద్దాం.



https://amaravathiteacher.com

## పదాలు-అర్థాలు

| పదం | | అర్థం | పదం | | అర్థం |
|---|---|---|---|---|---|
| ప్రాచీన | = | పాత, పురాతన | రక్తి కట్టడం | = | అలరించడం |
| ప్రాముఖ్యం | = | ప్రాధాన్యం | శ్రుత పాండిత్యం | = | వినడం ద్వారా నేర్చుకోవడం |
| ఆమడ | = | ఎనిమిదిమైళ్ళ దూరం | చమత్కారం | = | నేర్పు |
| శతాబ్దం | = | వంద సంవత్సరాలు | పారాయణం | = | శ్రద్ధగా చదవడం |
| నానుడి | = | వాడుకగా అనే మాట, సామెత | గ్రంథస్థం | = | పుస్తక రూపంలో ఉండడం |
| తర్ఫీదు | = | శిక్షణ, అభ్యాసం | నైపుణ్యం | = | నేర్పు, ప్రావీణ్యం |

# ఇవి చేయండి

## వినడం - ఆలోచించి మాట్లాడటం

1. జానపదకళల్లో తోలుబొమ్మలాట గురించి తెలుసుకున్నావు కదా? నీకేమనిపించింది?
2. మీ ఊరి జాతరలో, పండుగలలో మీరు చూసిన జానపదకళల గురించి చెప్పండి.
3. పాఠంలో మీకు నచ్చిన అంశం ఏమిటి? తోలుబొమ్మల్లా మీరు ఏయే బొమ్మలు తయారు చేస్తారు?

## చదవడం - వ్యక్తపరచడం

**అ) పాఠం చదవండి. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. తోలుబొమ్మలాట ఏయే జిల్లాలలో ప్రదర్శిస్తారు?

   జ. ______________________________

2. తోలుబొమ్మల తయారీలో వాడే రంగులు ఏవి?

   జ. ______________________________

3. తోలుబొమ్మలాటలో నవ్వించే పాత్రలు ఏవి?

   జ. ______________________________



AP SCERT

## పదజాలం

**అ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదానికి అర్థాన్ని రాయండి.**

1. మన సంస్కృతిని తెలుసుకోవడానికి ప్రాచీన గ్రంథాలను <u>పారాయణం</u> చేయాలి.

   జ. ______________________________

2. తాటియాకులపై రాసిన రచనలను <u>గ్రంథస్థం</u> చేశారు.

   జ. ______________________________



https://amaravathiteacher.com

## స్వీయరచన



1. తోలుబొమ్మలాటలో ఏ వస్తువుతో బొమ్మలు తయారు చేస్తారు?
2. తోలుబొమ్మలాటలో పాత్రల గురించి రాయండి.
3. తోలుబొమ్మల తయారీ విధానాన్ని మీ మాటల్లో వివరించండి?
4. తోలుబొమ్మల తయారీలో రంగుల కోసం ఏమేమి ఉపయోగిస్తారు?
5. మీరు తోటుబొమ్మలాట ప్రదర్శన చూశారు. ఆ కళాకారులను ఏం ప్రశ్నలు అడుగుతారు?
6. జానపదకళ మరుగున పడకుండా ఉండేందుకు మనం ఏమి చేయాలి?

## సృజనాత్మకత

**కింది సంఘటనను చదవండి. ఇచ్చిన సూచనలతో సంఘటనను మార్చి రాయండి.**

నందు ఆటలు ఆడి ఇంటికి వచ్చాడు. బల్ల మీద ఒక చిన్న అట్టపెట్టె కనిపించింది. నందు ఆశ్చర్యంగా చూశాడు. 'ఇది నా పెట్టె కాదే! ఎవరు పెట్టారో?' అని అనుకున్నాడు. అతను అట్టపెట్టెను నెమ్మదిగా తెరిచాడు. దానిలో మూడు చాక్లెట్లు ఉన్నాయి. పైగా ఒక చిన్న కాగితం కూడా ఉంది. ఆ కాగితంపై ఇలా రాసి ఉంది. 'నిన్న నువ్వు నాకు పెన్ను ఇచ్చినందుకు ధన్యవాదాలు!'.

నందు నవ్వుకున్నాడు. అది అతని స్నేహితుడు సురేష్ పెట్టిన అట్టపెట్టె. సురేష్ తన కృతజ్ఞతను ఇలా చూపించాడు.

పై సంఘటనలో ఉన్న అట్ట పెట్టె, పెట్టెలో ఉన్న చాక్లెట్లను మార్చండి. వాటికి బదులుగా వేరే వస్తువులను జోడించండి. అలాగే కాగితంపై రాసి ఉన్న వాక్యాన్ని కూడా మార్చండి. సంఘటనను తిరిగి రాయండి.

## ప్రశంస

**జానపద కళలను ప్రదర్శించే కళాకారులను మీరు ఏవిధంగా గౌరవిస్తారు? ఏవిధంగా ప్రశంసిస్తారో రాయండి.**

________________________________________

________________________________________

________________________________________

APSCERT



https://amaravathiteacher.com

## భాషాంశాలు

**అ) కింది వాక్యాలను చదవండి.**

1. వాల్మీకి రామాయణాన్ని రచించాడు.
2. దశరథుడు అయోధ్యను పాలించాడు.
3. సంఘసంస్కర్తలు దురాచారాలను నిర్మూలించారు.
4. నవీన్ 'ఎలుకవీరుడు' కథ చదువుతున్నాడు.



**పై వాక్యాలకు సంబంధించిన ప్రశ్నార్థక వాక్యాలను చదవండి.**

1. రామాయణాన్ని <u>ఎవరు</u> రచించారు?
2. అయోధ్యను <u>ఎవరు</u> పాలించారు?
3. దురాచారాలను <u>ఎవరు</u> నిర్మూలించారు?
4. ఎలుకవీరుడు కథను <u>ఎవరు</u> చదివారు?

**ఆ) పిల్లలూ! పై వాక్యాలలో ఏ ప్రశ్నార్థక పదం ఉన్నదో గమనించండి. ఈ ప్రశ్నలకు వచ్చే సమాధానాలేవో చెప్పండి. ఇలా "ఎవరు" అనే పదానికి సమాధానంగా వచ్చే వాటిని "కర్త" అంటారు.**

**కింది ప్రశ్నలను చదవండి.**



1. వాల్మీకి దేన్ని రచించాడు?
2. దశరథుడు దేన్ని పాలించాడు?
3. సంఘసంస్కర్తలు వేటిని నిర్మూలించారు?
4. నవీన్ ఏ కథను చదివాడు?

**ఇ) ఈ ప్రశ్నలకు వచ్చే సమాధానాలు ఏవో చెప్పండి. మీరు చెప్పిన మాటలను అంటే ఎవరిని, దేనిని, వేటిని అనే పదాలకు సమాధానంగా వచ్చే పదాలను 'కర్మ' అంటారు.**

**ఈ) పై వాక్యాలలో ఒక పని జరగటాన్ని తెలియచేసే పదాలను క్రియలంటారని మీకు తెలుసుకదా!**

**ఉ) కింది వాక్యాలను చదవండి. కర్త, కర్మ, క్రియలను గుర్తించి రాయండి.**



1. తాబేలు కుందేలును ఓడించింది.
2. సుబ్బు బొమ్మలు గీశాడు.
3. మేరి పాట పాడింది.
4. గాంధీ మనకు స్వాతంత్ర్యం సాధించాడు.
5. శ్రీకృష్ణదేవరాయలు విజయనగరాన్ని పాలించాడు.

AP SCERT



https://amaravathiteacher.com

**ఊ) క్రియలు ప్రధానంగా రెండు రకాలు. 1. సమాపక క్రియ , 2. అసమాపక క్రియ. ఒక క్రియాపదం వాక్యాన్ని పూర్తి చేస్తే అది 'సమాపక క్రియ'.**

ఉదా : సలీం పాఠం చదివాడు.

**ఒక క్రియాపదం వాక్యాన్ని పూర్తి చేయలేకపోతే అది 'అసమాపక క్రియ'.**

ఉదా : సలీం పాఠం చదివి ...

ఇలాంటి వాక్యాలు మీ ముందు పాఠాలలో ఉన్నాయి. గుర్తించి రాయండి.

| సమాపక క్రియావాక్యం | అసమాపక క్రియావాక్యం |
|---|---|
| ________________ | ________________ |
| ________________ | ________________ |
| ________________ | ________________ |

## ప్రాజెక్టు పని

**జానపద కళలకు సంబంధించిన వివిధ చిత్రాలను, పాటలను సేకరించండి. తరగతిలో ప్రదర్శించండి.**

## దీనిని కూడా తెలుసుకోండి

కార్టూన్లు మనిషి భావాలను, ఆలోచనలను, సామాజిక పరిస్థితులను సరదాగా, అర్థవంతంగా చిత్రాల ద్వారా వ్యక్తపరిచే కళే కార్టూన్. కార్టూన్‌లు సృజనాత్మకతకు ప్రతీకలు. పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇవి సులభంగా అర్థమయ్యేలా ఉండడంతో ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా ప్రాచుర్యం పొందాయి. 18వ శతాబ్దంలో యూరప్‌లో రాజకీయ కార్టూన్‌లు పత్రికల్లో ప్రచురించడం ప్రారంభమైంది. 20వ శతాబ్దానికి వచ్చేసరికే కార్టూన్‌లు యానిమేషన్ రూపంలో సినిమాలు, టెలివిజన్ ద్వారా మరింత ప్రజాదరణ పొందాయి. కార్టూన్‌లు రోజువారీ రాజకీయాలు, సామాజిక సమస్యలను విమర్శనాత్మకంగా కానీ, హాస్యరసంతో వివరించడానికి ఉపయోగిస్తారు. కామిక్ చిత్రాలను వరుస ఫ్రేంలతో చిన్న కథల రూపంలో చెప్పబడే కార్టూన్‌లు.

పిల్లలు వీటిని ఎక్కువగా ఇష్టపడతారు. యానిమేటెడ్ కార్టూన్‌లు ప్రతి ఫ్రేం కదలికల చూపించే విధంగా రూపొందించే యానిమేషన్‌లు. టామ్ అండ్ జెర్రీ, డోరెమాన్ వంటి కార్టూన్ సిరీస్‌లు ఈ విభాగంలోనికి వస్తాయి.

## ధారణ చేద్దాం

| | |
|---|---|
| **అందమైన సూక్తి అరుణోదయంబట్లు**<br>**బాల మానసముల మేలుకొల్పు**<br>**సూక్తిలేని మాట శ్రుతిలేని పాటరా**<br>**లలిత సుగుణజాల! తెలుగుబాల!** | **భావం :** మంచి గుణములు కల తెలుగు బిడ్డా! ఒక చక్కని సూక్తి అనేది సూర్యోదయం లాంటిది. సూర్యుడు ఉదయించి చీకట్లను పోగొట్టి, లోకాన్ని ఎలా మేలుకొల్పుతాడో, అలాగే ఒక మంచి మాట పిల్లల మనసుల్లోని అజ్ఞానాన్ని పోగొట్టి వారిని మేల్కొలుపుతుంది. సూక్తి లేని మాట శ్రుతి లేని పాటలాంటిది.<br>**– జంధ్యాల పాపయ్యశాస్త్రి** |

AP SCERT



https://amaravathiteacher.com



## చదువుదాం



# కూచిపూడి నృత్యం-ఒక సంప్రదాయ కళ

కూచిపూడి నృత్యం తెలుగువారి ప్రత్యేక నృత్యరీతి. ఇది ఆంధ్రరాష్ట్రంలో కృష్ణాజిల్లాలోని దివిసీమలో 'కూచిపూడి' అనే గ్రామంలో కొన్ని శతాబ్దాల పూర్వం ఆవిర్భవించిన కళారూపం. ఈ ఊరిపేరుతోనే ఇది ప్రసిద్ధమైంది.



సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళకు మూలపురుషుడు అంటారు. ఆయన నాడు ప్రచారంలో ఉన్న యక్షగానాది కళారూపాలను స్వీకరించి కూచిపూడి నృత్య ప్రక్రియను అభివృద్ధి చేశాడు. ఈయన రచించిన నాట్య నాటకం 'భామాకలాపం'. తెలుగులో ఇది మొట్టమొదటి నృత్య నాటకం. కూచిపూడి నాట్యకళాకారులు విస్తృతంగా ప్రదర్శించే నాటకమిది.

నాట్యం అభినయప్రధానం. అభినయం నాలుగు రకాలు. అవయవాల కదలికతో భావవ్యక్తీకరణ ఆంగికాభినయం. భాష ద్వారా వ్యక్తీకరణ వాచికాభినయం. వేషం ద్వారా భావవ్యక్తీకరణ ఆహార్యాభినయం. శరీరంలో కలిగే మార్పుల ద్వారా భావవ్యక్తీకరణ సాత్వికాభినయం.

కూచిపూడి కళాకారులు తమ నృత్య నాటకాలతో పాటు పగటి వేషాలు కూడా వేస్తారు. వాళ్లు వేసే పగటి వేషాల్లో ప్రధానమైనది అర్ధనారీశ్వరవేషం. అర్ధనారీశ్వర వేషంలో కుడివైపు పురుషుడు, ఎడమవైపు స్త్రీ ఉంటారు. ఈ రెండు వేషాలను వేరుచేస్తూ పై నుండి క్రింది వరకు ఒక తెర ఉంటుంది. ఒక వేషం మాట్లాడేటప్పుడు రెండోవైపును తెర కప్పుతుంది.

జనానికి వినోదం కలిగించడం, వారిని నాటకంవైపు ఆకర్షించడం ఈ పగటి వేషాల ప్రయోజనం. ఈ వేషాల ద్వారా సాంఘిక దురాచారాలను విమర్శించడం కూడా ఉంది.

కూచిపూడి నాటక ప్రదర్శనలను 'భాగవత మేళా' అని కూడా అంటారు. వీటిల్లో స్త్రీ పురుష పాత్రలు రెండూ ఉంటాయి. కాని ఇటీవలి వరకు స్త్రీ పాత్రను కూడా పురుషులే ధరించేవారు. ఇప్పుడు స్త్రీలు కూడా ధరిస్తున్నారు.

కీ.శే. భాగవతుల రామయ్య, హరిమాధవయ్య, చింతా వెంకట రామయ్య, తాడేపల్లి పేరయ్య, భాగవతుల విస్సయ్య, వెంపటి వెంకట నారాయణ, దర్భా వెంకటేశ్వర్లు, వేదాంతం పార్వతీశం, వేదాంతం వెంకటాచలపతి, వేదాంతం రామకృష్ణయ్య, వేదాంతం రాఘవయ్య, చింతా కృష్ణమూర్తి, వేణుగోపాలకృష్ణశర్మ, వేదాంతం రత్తయ్యశర్మ, వేదాంతం సీతారామశాస్త్రి మొదలయినవారు కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తం చేశారు.

AP SCERT



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

**అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కింది వాక్యంలో గీతగీసిన పదానికి అర్థాన్ని రాయండి.

ప్రాచీన కట్టడాలను చూసినప్పుడు వింత అనుభూతి కలుగుతుంది.

జ. ______________________________

2. కింది పదంతో సొంతవాక్యాన్ని రాయండి.

నేర్చుకోవడం : ______________________________

3. వాక్యాన్ని చదవండి. కర్తను గుర్తించండి.

హవీల పాట పాడింది. ( )

అ) హవీల ఆ) పాట ఇ) పాడింది ఈ) పాటలు

**ఆ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

గీత, మమత మంచి స్నేహితులు. ఒక రోజు వారు బుర్రకథ చూడటానికి గ్రామ మైదానానికి వెళ్లారు. బుర్రకథలోని పాటలు, సంభాషణలు వారికి చాలా బాగా నచ్చాయి. కళాకారులు చెప్పిన నీతి కథను శ్రద్ధగా విన్నారు. మంచిపనులు చేయాలి, చెడుపనులు చేయకూడదు అనే సందేశం వారికి స్ఫూర్తినిచ్చింది. బుర్రకథ చూసి ఇద్దరూ చాలా ఆనందించారు.

1. బుర్రకథను చూడడానికి ఎవరెవరు ఎక్కడికి వెళ్లారు?

జ. ______________________________

2. బుర్రకథలో చెప్పిన విషయాలు రాయండి.

జ. ______________________________

3. బుర్రకథలో విన్న విషయాన్ని స్నేహితులకు చెప్పడం వల్ల ఏమి జరుగుతుంది? ( )

అ) బుర్రకథలు నేర్చుకుంటారు. ఆ) మంచి ఆలోచనలు పంచుకుంటారు.

ఇ) సమయం వృథా అవుతుంది. ఈ) పుస్తకాలు చదువుతారు.

**ఇ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. తోలుబొమ్మలాటలో నవ్వించే పాత్రల పేర్లు రాయండి.

జ. ______________________________

2. తోలుబొమ్మలాటలో ప్రదర్శించే కథలను పిల్లలు ఎలా నేర్చుకుంటారు?

జ. ______________________________

AP SCERT



https://amaravathiteacher.com

3. బాలల దినోత్సవం రోజు మీ బడిలో ఏయే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారో రాయండి.

జ. ______________________________________________

______________________________________________

______________________________________________

4. జానపద కళాకారుల కృషిని గుర్తించి మీరు ఎలా ప్రోత్సహిస్తారో రాయండి.

జ. ______________________________________________

______________________________________________

______________________________________________

5. మన సంప్రదాయ కళలను కాపాడడం మన బాధ్యత అని మీరు ఎందుకు అనుకుంటున్నారు?

జ. ______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

AP SCERT

**ఈ) 'అల్లూరి సీతారామరాజు' ఏకపాత్రాభినయం ప్రదర్శించిన విద్యార్థిని ఎలా ప్రశంసిస్తారో రాయండి.**

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________



https://amaravathiteacher.com

# భావనా పటం – 5వ తరగతి

### CG - 1 : మౌఖిక భాషా నైపుణ్యాల అభివృద్ధి

1. గేయ భావాన్ని సొంతమాటల్లో చెప్పగలుగుతారు.
2. పాఠంలోని సంఘటనలను పద్యభావాన్ని సొంతమాటల్లో చెప్పగలుగుతారు.
3. ప్రయాణానికిఅవసరమైనవి ఏమేం సిద్ధం చేసుకుంటారో సొంతమాటల్లో చెప్పగలుగుతారు.
4. గేయ భావాన్ని సొంతమాటల్లో చెప్పగలుగుతారు.
5. తోలుబొమ్మలాడించడంలో కళాకారులు పాటించే నియమాలను వివరిస్తారు .

### CG - 2 : చదివి అర్థం చేసుకోవడం-వ్యక్తపరచడం

1. సైనిక పాఠశాలల గురించి చదివి అర్థం చేసుకుంటారు. ప్రశ్నలకు జవాబులు రాస్తారు.
2. బాలమేధావుల గురించిన పేరా చదివి అర్థం చేసుకుంటారు. ప్రశ్నలకుజవాబులు రాస్తారు.
3. హెలెన్ కెల్లర్ గురించి చదివి అర్థం చేసుకుంటారు. ప్రశ్నలకు జవాబులు రాస్తారు.
4. అపరిచిత కవిత చదివి అర్థంచేసుకుంటారు. ప్రశ్నలకు జవాబులు రాస్తారు.
5. పాఠాన్ని చదివి అర్థంచేసుకుంటారు. ప్రశ్నలకు జవాబులు రాస్తారు.




APSCERT

### CG - 3 : స్వీయరచన సామర్థ్యం అభివృద్ధి

1. గేయ భావాన్ని సొంత మాటల్లో రాస్తారు. విరామచిహ్నాలను ఉపయోగించగలుగుతారు
2. సంభాషణలను రాస్తారు. విరామచిహ్నాలను ఉపయోగించగలుగుతారు
3. ఊరు చుట్టూ ఉన్న విశేషాలను పేరాగా రాస్తారు. వాక్యాలలోని నామవాచకం, సర్వనామాలను గుర్తించగలుగుతారు.
4. భవిష్యత్‌లో ఏమి అవ్వాలనుకుంటున్నారో పేరాగా రాస్తారు. విశేషణాలు, క్రియలు గుర్తించగలుగుతారు.
5. ప్రశ్నార్థక వాక్యాలను, సమాపక, అసమాపక క్రియల గురించి తెలుసుకుంటారు.

### CG - 5 : పఠనాశక్తి-పఠనాభిరుచి

1. డా. యల్లాప్రగడ సుబ్బారావు గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదువుతారు.
2. సాహస బాలల అవార్డు గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదువుతారు.
3. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారక కట్టడం గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదువుతారు.
4. భారత రాజ్యాంగం గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదువుతారు.
5. కార్టూన్ల గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదువుతారు.

### CG - 4 : పదజాలాభివృద్ధి

1. పాఠంలోని పదాలకు నిఘంటువు ఆధారంగా పదాలకు అర్థాలు తెలుసుకుంటారు. అర్థాలను రాస్తారు.
2. పదాలకు అర్థాలు తెలుసుకుంటారు. పదాలతో సొంతవాక్యాలు రాస్తారు.
3. పట్టిక ఆధారంగా వాక్యాలను రాయగలుగుతారు.
4. పదాలకు అర్థాలు జతచేసి, రాయగలుగుతారు.
5. వాక్యాలను చదివి సరైన జావాబులను గుర్తిస్తారు .



https://amaravathiteacher.com